# జై భీమ్

తెలుగు దినపత్రిక

POWER OF PEOPLE

సమస్యలపై సమరంగా

Jai Bheem TV STRUGGLE FOR JUSTICE

సామాన్యుడి ఆయుధంగా






సంపుటి - 07 | సంచిక 237 | ఎడిటర్ : బరిగెల శివ | సోమవారం, 27, జులై 2026 | పేజీలు 8 | వెల రూ. 5

పబ్లిషర్స్ తెలంగాణ : హైదరాబాద్, ఆంధ్రప్రదేశ్ : విజయవాడ, ఢిల్లీ, కర్ణాటక, బెంగళూరు, తమిళనాడు, చెన్నై, మహారాష్ట్ర, ముంబై, గోవా, కేరళ, ఉత్తరప్రదేశ్, పంజాబ్, పశ్చిమబెంగాల్, అమెరికా, లండన్, ఆస్ట్రేలియా, దుబాయ్, మస్కట్




# దళితులపై దౌర్జన్యాలు

డాక్టర్ బరిగెల శివ
జై భీమ్ సంస్థల ఫౌండర్, చైర్మన్







షెడ్యూల్ కులాలను కించపరుస్తున్న అరాచక శక్తులు

వికలాంగులను వేధిస్తున్న ఆర్ఎస్ఎస్ వాదులు

దళిత ఎమ్మెల్యేలను దారుణంగా అవమానిస్తున్నారు

దళిత నాయకులను ఓర్వలే నోళ్ళంతా మతిస్థిమితం కోల్పోయిన వాళ్లు

సమాజం గర్వించే సేవలను అందించగల సమర్థులు దళిత నాయకులే

దళితులపై అవమానాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి

పనికిమాలిన వెధవలందరూ దళితులను టార్గెట్ చేస్తున్నారు

దళితులతో బహిరంగ చర్చ అంటేనే భయపడి చస్తున్నారు

దేశంలో రహస్య రాజకీయాలు ప్రజలపై ఒత్తిడి తెస్తున్నాయి

2029 తర్వాత బిజెపి కనుమరుగైపోవడం కాయం !

తెలుగు రాష్ట్రాల్లో దళిత రాజకీయ నాయకులపై పెరిగిపోతున్న దాడులు

దళిత నాయకులను తనిగట్టుకుని వేధిస్తే అదే స్థాయిలో పనిగట్టుకుని ఉరికిస్తారు : డాక్టర్ బరిగెల శివ

**దళితులపై పెరుగుతున్న దాడులు, వివక్ష ఘటనలు తీవ్ర ఆందోళన కలిగిస్తున్నాయని డాక్టర్ బరిగెల శివ అన్నారు. దళిత ప్రజాప్రతినిధులను అవమానించడం, వారికి రావాల్సిన అవకాశాలు, నిధులు అడ్డుకోవడం ప్రజాస్వామ్య విలువలకు** విరుద్ధమని విమర్శించారు. భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను పరిరక్షించడం ప్రతి ప్రభుత్వ బాధ్యత అని పేర్కొన్నారు. దళితులు, వికలాంగులు సహా అణగారిన వర్గాల భద్రతకు ప్రభుత్వాలు ప్రత్యేక చర్యలు తీసుకోవాలని కోరారు. సామాజిక న్యాయం, సమాన అవకాశాల అమలులో రాజీలు ఉండకూడదని అన్నారు. రాజకీయ స్వార్థం కోసం కుల విభజనలను ప్రోత్సహించడం సమాజానికి హానికరమని అభిప్రాయపడ్డారు. బహుజన ఐక్యతతో రాజ్యాంగ స్ఫూర్తిని కాపాడాలని పిలుపునిచ్చారు. ఈ మేరకు హైదరాబాద్‌లో విడుదల చేసిన ప్రకటనలో ఆయన తన అభిప్రాయాలను వెల్లడించారు.

- హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)

2

## ఇది నిజంగా కల నెరవేరిన క్షణం: వైభవ్ సూర్యవంశీ

జింబాబ్వేపై 3-0తో టీ20 సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన భారత్

ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ అవార్డులు గెలుచుకున్న యువ బ్యాటర్ వైభవ్

ఇది తనకు కల నెరవేరిన క్షణం అని వ్యాఖ్యానించిన వైభవ్ సూర్యవంశీ

జట్టుకు మంచి ఆరంభం ఇవ్వడమే తన లక్ష్యమని వెల్లడి

కెప్టెన్, కోచ్‌ల మద్దతుతోనే రాణించగలిగానని స్పష్టం

2




## ఎన్నికలకు గుడ్‌బై చెప్పిన సిద్ధరామయ్య

2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రకటన

రాజకీయాలు కలుషితమయ్యాయని, నిజాయితీగా కొనసాగడం కష్టమని వ్యాఖ్య

వయసు, ఆరోగ్య కారణాలనూ నిర్ణయానికి కారణంగా వెల్లడింపు

ఎన్నికలకు దూరమైనా ప్రజా జీవితంలో కొనసాగుతానని స్పష్టీకరణ

రాజకీయ భవిష్యత్తుపై మరోసారి చర్చకు దారితీసిన వ్యాఖ్యలు



2

## షర్మిలకు శస్త్రచికిత్స


ఆసుపత్రి బెడ్‌పై ఫొటోతో ఆందోళన

పొత్తికడుపు ఆపరేషన్ జరిగిందని వెల్లడి

వేగంగా కోలుకుంటున్నానన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్

ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు

త్వరలోనే రాజకీయ కార్యక్రమాల్లోకి రానున్న షర్మిల



2

## ఎమ్మెల్యే, ఎంపీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలి

యువతకు చట్టసభల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలని సీఎం రేవంత్ ప్రతిపాదన

21 ఏళ్లకే ఐఏఎస్, మేయర్లు అవుతున్నప్పుడు ఎమ్మెల్యేలు ఎందుకు కాదని ప్రశ్న

ఆగస్టులో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్న తెలంగాణ ప్రభుత్వం

గుజరాత్‌తో సమానంగా తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి

జెన్-జీ తరానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచాల్సిన అవసరాన్ని ప్రస్తావించిన సీఎం

2



జై భీమ్ తెలుగు దినపత్రిక POWER OF PEOPLE Jai Bheem

# దళితులపై దౌర్జన్యాలు

**షెడ్యూల్ కులాలను కించపరుస్తున్న అరాచక శక్తులు**
**వికలాంగులను వేధిస్తున్న ఆర్ఎస్ఎస్ వాదులు**
**దళిత ఎమ్మెల్యేలను దారుణంగా అవమానిస్తున్నారు**
**దళిత నాయకులను ఓర్వలే నోళ్ళంతా మతిస్థిమితం కోల్పోయిన వాళ్లు**
**సమాజం గర్వించే సేవలను అందించగల సమర్థులు దళిత నాయకులే**
**దళితులపై అవమానాలు విచ్చలవిడిగా పెరిగిపోతున్నాయి**
**పనికిమాలిన వెధవలందరూ దళితులను టార్గెట్ చేస్తున్నారు**
**దళితులతో బహిరంగ చర్చ అంటేనే భయపడి చస్తున్నారు**
**దేశంలో రహస్య రాజకీయాలు ప్రజలపై ఒత్తిడి తెస్తున్నాయి**
**2029 తర్వాత బిజెపి కనుమరుగైపోవడం కాయం !**
**తెలుగు రాష్ట్రాల్లో దళిత రాజకీయ నాయకులపై పెరిగిపోతున్న దాడులు**
**దళిత నాయకులను తనిగట్టుకుని వేధిస్తే అదే స్థాయిలో పనిగట్టుకుని ఉరికిస్తారు**
**డాక్టర్ బరిగెల శివ**

**హైదరాబాద్ (జై భీమ్ డెస్క్)**

దళిత నాయకులను అవమానిస్తే దరిదాపుల్లో లేకుండా తరిమికొడుతామని డాక్టర్ బరిగెల శివ హెచ్చరించారు.తెలుగు రాష్ట్రాల్లో దళితులపై తీవ్రమైన దౌర్జన్యాలతో కూడిన దాడులు జరుగుతున్నాయని మండిపడ్డారు.దళితుల రిజర్వేషన్లలో దౌర్జన్యంగా చొరబడి ఈడబ్ల్యూఎస్ కోటాతో అన్ని రకాల సౌకర్యాలు పొందుకుంటున్న వ్యక్తులు రాజకీయపరంగా ఉపయోగించుకుంటూ నామినేటెడ్ పోస్టుల పరంగా ఎస్సీ ఎస్టీలు పొందుకోవాల్సిన రిజర్వేషన్లను పరోక్షంగా అనుభవిస్తున్నారని నిలదీశారు.రాజకీయాల్లో కులాలను పెంచి పోషిస్తూ కుల సామ్రాజ్యాలకు పెద్దపీట వేస్తూ రాజకీయ ప్రయోజనాలను పొందుకుంటున్నారని విమర్శించారు.భారత రాజ్యాంగం కల్పించిన హక్కులను కాలరాయడం ఎవ్వనికరం కాదని హెచ్చరించారు. తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశవ్యాప్తంగా మతాలను పెంచి పోషిస్తున్నది బిజెపి పార్టీ అంటూ దేశంలో జరుగుతున్న అల్లర్లు బాహాటంగా తెలియజేస్తున్నా యన్నారు.ఆర్ఎస్ఎస్ అరాచక శక్తులు దేశవ్యాప్తంగా రిజిస్ట్రేషన్ లేని సంస్థలు నడిపిస్తూ కేంద్ర ప్రభుత్వం నుండి బయట దేశాల నుండి లక్షల కోట్ల రూపాయలు దోచుకుంటున్నారని వాళ్లపై మాట్లాడని ప్రభుత్వ పెద్దలు, అగ్రవర్ణాల ప్రజాప్రతినిధులు షెడ్యూల్ కులాలకు చెందిన ప్రజాప్రతినిధులపై అధికారులపై నాయకులపై సామాన్యులపై విచ్చలవిడిగా రెచ్చిపోతూ పైశాచిక ఆనందం పొందుతున్నారని హెచ్చరించారు.దళితులను చిన్న చూపు చూస్తున్న అరాచక శక్తులు అందరూ భారత రాజ్యాంగ పరిధిలో నడుస్తున్న ప్రభుత్వాల ఆధీనంలో జీవిస్తున్నామని సంగతిని మర్చిపోకూడదని అలాంటి భారత రాజ్యాంగాన్ని స్థాపించిన ప్రఖ్యాత మహనీయులు డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తు పెట్టుకోవాలన్నారు.అసెంబ్లీలలో దళిత ఎమ్మెల్యేలను కించపరచడం దళిత మంత్రులపై పార్షాలిటీతో కూడిన అవమానాలకు గురిచేయడం అదే సందర్భంలో ఎంపీలను అవమానపరచడం వాళ్లకు రావాల్సిన నిధులను అడ్డుపడుతూ సకాలంలో రాకుండా ప్రజాసేవకు అడ్డుపడడం కష్ట కాలంలో ప్రజలను ఆదుకోకుండా చేస్తున్నారని సూటిగా నిలదీశారు.తెలుగు రాష్ట్రాల్లో అనధికారికంగా డబ్బు సంపాదించే వ్యక్తులు జేబు దొంగలని వర్ణించారు.ప్రభుత్వాల పేరు చెబుతూ అనధికార సంస్థలను నడిపిస్తూ ఆయా సంస్థల పేరు చెప్పుకొని రాజకీయాల పేరు చెప్పుకొని అధికార పదవుల పేరు చెప్పుకొని అడ్డగోలుగా సంపాదించుకునే వ్యక్తులందరూ చరిత్రహీనులేనని మరొకసారి తేల్చి చెప్పారు.

**సఖ్యత లేని సంస్కారం..**

ప్రతి చోట ప్రతి సందర్భంలో షెడ్యూల్ కులాలను అవమానకరంగా చూడడం దేశంలో విచ్చలవిడిగా పెరిగిపోతుందని తెలుగు రాష్ట్రాల్లోనైతే మరింతగా బలపడుతుందని హెచ్చరించారు.రాజకీయాల ప్రభావం ఉన్నత వర్గాలకు ఒక రకంగా మధ్యస్థ వర్గాలకు ఒకరకంగా సామాన్య వర్గాలకు ఒకరకంగా షెడ్యూల్ కులాలకు ఒక రకంగా లబ్ధి చేకూర్చబడేలా బాహాటంగా ప్రయత్నాలు సాగుతున్నాయని వాటి వల్ల బలమున్నోదే రాజ్యం కులమున్నోనిదే ఆధిపత్యం అనే విధంగా రాజకీయాల ఉనికి నడుస్తుందని గుర్తు చేశారు.ప్రజలకు అత్యంత సన్నిహితంగా అందుబాటులో ఉంటూ సేవలందించడంలో షెడ్యూల్ కులాల ప్రజాప్రతినిధులు వరుసలో ఉంటారన్న సంగతిని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలన్నారు. సంపన్న వర్గాల్లో ప్రజాసేవ కట్టుబడి పని చేసే నాయకులను గాని ప్రజాప్రతిని అధికారులను గాని ఎప్పటికప్పుడు గౌరవించుకొని తీరుతామని ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న ప్రతి నాయకుని సూటిగా నిలదీయడానికి వెనుకాడ బోమని హెచ్చరించారు.ప్రజలకు మేలు చేయలేని ప్రజాప్రతినిధులు సమయానుకూలంగా కులాలను అడ్డం పెట్టుకుంటున్నారని దేశవ్యాప్తంగా అరాచక శక్తుల ఆగడాలు ఒక్కొక్కటిగా వెలుగులోకి వస్తుండడంతో ఇన్నా ,సోషల్ మీడియా,యూట్యూబ్ ఛానల్స్ దేశవ్యాప్తంగా అరాచక శక్తుల దౌర్జన్యాలను ఎప్పటికప్పుడు నిలదీస్తుందని ప్రస్తుతం దేశంలో కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా 90 శాతం సోషల్ మీడియా పనిచేస్తుందని గుర్తు చేశారు.షెడ్యూల్ కులాలను వాళ్ల పరిజ్ఞానాన్ని తట్టుకోలేని కుహన శక్తులు ఎటు తోచక బూతు పురాణాలకు ఎగబడుతున్నారని హెచ్చరించారు.జంతర్ మంతర్ ధర్నాలో ఉద్యమ కేంద్ర బిందువులుగా నిలిచిన అభిజిత్ దీప్కే,ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్,తమిళనాడు సీఎం విజయ్,షెడ్యూల్ కులాల వర్గాలకు చెందిన వాళ్లేనని దేశ రూపురేఖలను మార్చే ఉద్యమాన్ని తలపెట్టి షెడ్యూల్ కులాల పవర్ ఏంటో చూపించారని ఈ సందర్భంగా గుర్తు చేశారు.వాళ్లకు వెన్ను దండగా నిలుస్తూ తన ప్రాణాలను లెక్క చేయకుండా విద్యార్థుల మధ్యలోకి వచ్చి విద్యార్థులతో పాటు ధర్నాలో పాల్గొని రక్తం చిందించిన ఏఐసీసీ ప్రధాన నేత రాహుల్ గాంధీ షెడ్యూల్ కులాల వర్గాలు అంబేద్కర్ రాసిన రాజ్యాంగం పది కాలాలపాటు పకడ్బందీగా ఉండాలని ప్రాణ త్యాగాలకు సిద్ధపడ్డ పోరాటం దేశ ప్రజలకు ఎంతగానో నచ్చిందని తెలిపారు.విలువలతో బ్రతకలేని ప్రతి ఒక్కరూ సామాన్యులపై విరుచుకుపడడం అలవాటుగా పెట్టుకుంటున్నారని హెచ్చరించారు.గత రెండు సంవత్సరాలుగా షెడ్యూల్ కులాలపై కిరాతకమైన దాడులు, భయంకరమైన దాడులు పెరిగిపోతున్నాయని రాజకీయ పార్టీలలో మరింతగా ముదిరిపోయినాయన్నారు. షెడ్యూల్ కులాల నాయకులపై విరుచుకుపడుతున్నారని అవమానకరంగా చూస్తున్నారని నాయకుల మధ్య అసమానతలను పెంచి పోషిస్తూ రాజకీయ స్వార్థాన్ని పెంపొందించుకుంటున్నారని అన్నారు.ఎక్కడైతే అణిచివేత ఎక్కువ అవుతుందో అక్కడే తిరుగుబాటు కూడా ఎక్కువ అవుతుందని క్రితం రోజుల ముందు ఢిల్లీ ప్రాంతాన్ని గడగడలాడించిన విద్యార్థి ఉద్యమాలు బహిర్గతం చేశా అన్నారు.రాజకీయ నాయకులు వాళ్ల అస్తిత్వం కోలిపోతుండడం వల్లనే షెడ్యూల్ కులాలకు చెందిన రాజకీయ నాయకులను ప్రజాప్రతినిధులను పావులుగా వాడుకునే ప్రయత్నం చేస్తూ వాళ్ళని తీవ్రంగా కించపరుస్తున్నారని హెచ్చరించారు.ప్రజా సేవలో పోటీతత్వం పెరగాలంటే షెడ్యూల్ కులాల వర్గాలకు సంబంధించిన నియోజకవర్గాల్లో అసెంబ్లీ స్థానమైన ,పార్లమెంటు స్థానమైన కావాల్సినన్ని నిధులను మంజూరు చేస్తూ ప్రభుత్వాలు ప్రజాసేవకు కట్టుబడి ఉండాలని గుర్తు చేశారు.అనుకూల వర్గాలకు పెద్దపీట వేస్తూ అణగారిన వర్గాలకు కావాల్సిన చేయుటను ఇవ్వటం లేదని వాపోయారు.తెలుగు రాష్ట్రాల్లోనే కాకుండా దేశం మొత్తంగా ఎక్కడ చూసినా క్రైస్తవులపై ఊహించని దాడులు జరుగుతున్నాయని వాటినిని అన్నింటిని రిజిస్ట్రేషన్ లేని ఆర్ఎస్ఎస్ సంస్థకు చెందిన వ్యక్తులే దాడులు చేస్తున్నారని ప్రతి దాడిలో పాల్గొంటున్న వ్యక్తుల ఆధారాలు వెల్లడిస్తున్నాయన్నారు.షెడ్యూల్ కులాలపై కేవలం ఎస్సీ మాల మాదిగలకు సంబంధించిన వ్యక్తులపై మాత్రమే కిరాతకమైన దాడులు చేస్తున్నారని అదే సందర్భంలో వికలాంగులపై కూడా విరోచితమైన వేధింపులతో కూడిన దాడులకు పాల్పడుతున్నారని తీవ్రంగా హెచ్చరించారు.తెలుగు రాష్ట్రాల ప్రభుత్వాలు షెడ్యూల్ కులాల ప్రజాప్రతినిధులకు పెద్దపీట వేస్తూ సకాలంలో నిధులు మంజూరు చేస్తూ వాళ్లకు సంభవిస్తున్న దాడులను నియంత్రిస్తూ ప్రజాసేవలో స్వేచ్ఛగా ముందుకు సాగే విధంగా చొరవ చూపాలని పేర్కొన్నారు.వికలాంగులను వేధించే వెధవలకు త్వరలో తగిన శాస్తి జరగబోతుందని హెచ్చరించారు.వికలాంగులతో పెట్టుకుంటే పుట్టగతులు. ఉండవన్న సంగతి తెలిసినప్పటికీ చాలాచోట్ల అరాచక శక్తులు వికలాంగులపై కావాలనే ఎగబడుతున్నారని వికలాంగుల సంక్షేమానికి రక్షణ కల్పించాల్సిన బాధ్యత ప్రభుత్వాలపై పెద్ద ఎత్తున ఉందన్న సంగతిని గుర్తు చేశారు.తెలుగు రాష్ట్రాల్లో దళిత ఎమ్మెల్యేలకు దళిత ఎంపీలకు తగిన ప్రాధాన్యతను ఇవ్వాల్సిన బాధ్యత రాష్ట్ర ముఖ్యమం త్రులదేనంటూ గుర్తుచేశారు. షెడ్యూల్ కులాల ఐక్యత ఉన్నత స్థాయిలో ఏర్పడితేనే వాళ్ళ మనుగడను కాపాడుకోగలుగుతారని సమాజంలో షెడ్యూల్ కులాలు ఎదుర్కొంటున్న అరాచక శక్తుల దాడులను తిప్పి కొట్టడానికి సాంకేతికపరమైన పరిజ్ఞానంతో పాటు శక్తి వంచనగా లేకుండా అన్ని రంగాల్లో ఎదగాలని గుర్తు చేశారు.తెలుగు రాష్ట్రాల్లో అరాచక శక్తుల ఆగడాలు ఎక్కువైపోతున్నాయని వాళ్ళు నిర్వహిస్తున్న ప్రతి పనిలో ఆధారాలన్నీ మాయమైపోతున్నాయని అదే తరుణంలో షెడ్యూల్ కులాల విషయానికి వస్తే వెంటపడి వేధిస్తూ పబ్బం గడుపుకుంటున్నారని హెచ్చరించారు.బహుజనుల ఐక్యత ఒకటైతే రాజ్యాధికారం సాధించడం పెద్ద గొప్పేమీ కాదని తేల్చి చెప్పారు.

# ఇది నిజంగా కల నెరవేరిన క్షణం: వైభవ్ సూర్యవంశీ

**జింబాబ్వేపై 3-0తో టీ20 సిరీస్ క్లీన్‌స్వీప్ చేసిన భారత్**
**ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, సిరీస్ అవార్డులు గెలుచుకున్న యువ బ్యాటర్ వైభవ్**
**ఇది తనకు కల నెరవేరిన క్షణం అని వ్యాఖ్యానించిన వైభవ్ సూర్యవంశీ**
**జట్టుకు మంచి ఆరంభం ఇవ్వడమే తన లక్ష్యమని వెల్లడి**
**కెప్టెన్, కోచ్‌ల మద్దతుతోనే రాణించగలిగానని స్పష్టం**



**జింబాబ్వే, జులై 26 (జై భీమ్ న్యూస్) :**

జింబాబ్వేతో జరిగిన టీ20 సిరీస్‌లో ప్లేయర్ ఆఫ్ ద మ్యాచ్, ప్లేయర్ ఆఫ్ ద సిరీస్ అవార్డులు అందుకోవడం నిజంగా కల నెరవేరిన క్షణం అని భారత యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ ఆనందం వ్యక్తం చేశాడు. ఈ సిరీస్ తనకు ఎంతో ప్రత్యేకం అని, తొలిసారి ఈ రెండు అవార్డులను ఒకేసారి గెలుచుకోవడం చాలా సంతోషంగా ఉందని సిరీస్ ముగింపు అనంతరం వ్యాఖ్యానించాడు. తన విజయం వెనుక కెప్టెన్, కోచ్‌ల మద్దతు ఎంతగానో ఉందని, వారు తనపై ఉంచిన నమ్మకమే స్వేచ్ఛగా ఆడేందుకు దోహదపడిందని అన్నాడు. ఈ పర్యటనలో తన సన్నద్ధత గురించి వైభవ్ మాట్లాడుతూ, “హరారేకు వచ్చిన తర్వాత రెండు, మూడు రోజుల పాటు మా ప్రిపరేషన్ చాలా బాగా జరిగింది. గతంలో నేను అండర్-19 ప్రపంచకప్ కూడా ఇక్కడే ఆడాను. కాబట్టి ఈ వేదికలో ఆడటాన్ని నేను చాలా ఆస్వాదిస్తాను” అని తెలిపాడు. జట్టులోని ప్రతి ఒక్కరూ తనకు అండగా నిలిచారని, వారి ప్రోత్సాహం వల్లే తాను మెరుగైన ప్రదర్శన చేయగలిగానని సూర్యవంశీ వివరించాడు. తన దూకుడైన ఆటతీరు గురించి మాట్లాడుతూ, “టీ20 క్రికెట్‌లో నా ఆటతీరు ఎలా ఉంటుందో, ఈ సిరీస్‌లోనూ అదే ప్రదర్శించాను. జట్టు కోసం నా సహజమైన ఆటను ఆడటానికి ప్రయత్నించాను. మూడు మ్యాచ్‌లలోనూ జట్టుకు మంచి ఆరంభాన్ని ఇవ్వాలనే లక్ష్యంతో బరిలోకి దిగాను” అని వైభవ్ తన బ్యాటింగ్ శైలి గురించి చెప్పాడు. “ఒకసారి మంచి ఆరంభం లభించిన తర్వాత, దానిని భారీ ఇన్నింగ్స్‌గా మలచాలనేది నా ఆలోచన. ప్రాక్టీస్ సెషన్స్‌లో నేను ఏ షాట్లు అయితే సాధన చేస్తానో, అవే షాట్లను మ్యాచ్‌లోనూ అమలు చేయడానికి ప్రయత్నిస్తాను” అని తన సక్సెస్ మంత్రాన్ని పంచుకున్నాడు. ఆదివారం హరారే స్పోర్ట్స్ క్లబ్ వేదికగా జరిగిన చివరిదైన మూడో టీ20లో వైభవ్ సూర్యవంశీ విధ్వంసకర ఇన్నింగ్స్ ఆడాడు. కేవలం 49 బంతుల్లోనే 81 పరుగులు సాధించి భారత జట్టు భారీ స్కోరుకు పునాది వేశాడు. దాంతో భారత్, నిర్ణీత 20 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 192 పరుగుల భారీ స్కోరు చేసింది. అనంతరం లక్ష్యఛేదనలో జింబాబ్వే జట్టును భారత బౌలర్లు కట్టడి చేశారు. దీంతో టీమిండియా 35 పరుగుల తేడాతో విజయం సాధించి, సిరీస్‌ను 3-0తో క్లీన్‌స్వీప్ చేసింది. ఈ సిరీస్ ద్వారా వైభవ్ తన తొలి రెండు టీ20 అంతర్జాతీయ అర్ధ సెంచరీలు నమోదు చేసి, భవిష్యత్ స్టార్ గా తననను తాను నిరూపించుకున్నాడు.

# షర్మిలకు శస్త్రచికిత్స

**ఆసుపత్రి బెడ్‌పై ఫొటోతో ఆందోళన**
**పొత్తికడుపు ఆపరేషన్ జరిగిందని వెల్లడి**
**వేగంగా కోలుకుంటున్నానన్న ఏపీ కాంగ్రెస్ చీఫ్**
**ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికీ కృతజ్ఞతలు**
**త్వరలోనే రాజకీయ కార్యక్రమాల్లోకి రానున్న షర్మిల**

**అమరావతి, జులై 26 (జై భీమ్ న్యూస్) :**



ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ (ఏపీసీసీ) అధ్యక్షురాలు వైఎస్ షర్మిలకు పొత్తికడుపుకు సంబంధించిన శస్త్రచికిత్స జరిగినట్లు ఆమె స్వయంగా వెల్లడించారు. ఆసుపత్రి బెడ్‌పై చికిత్స పొందుతున్న ఫొటో సోషల్ మీడియాలో వైరల్ కావడంతో ఆమె ఆరోగ్యంపై వ్యక్తమైన ఆందోళనలకు తెరదించుతూ ‘ఎక్స్’ వేదికగా స్పందించారు. ఇటీవల తనకు పొత్తికడుపుకు సంబంధించిన సాధారణ ఆపరేషన్ జరిగిందని, ప్రస్తుతం వేగంగా కోలుకుంటున్నానని తెలిపారు. తన ఆరోగ్యం గురించి ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని పేర్కొంటూ, ఈ సమయంలో తన కోసం ప్రార్థనలు చేసిన ప్రతి ఒక్కరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. వారి ప్రేమ, ఆదరణ, ఆశీస్సులు తనకు ఎంతో ధైర్యాన్ని ఇచ్చాయని పేర్కొన్నారు. ఏపీసీసీ అధ్యక్షురాలిగా బాధ్యతలు చేపట్టిన తర్వాత రాష్ట్ర రాజకీయాల్లో చురుకుగా వ్యవహరిస్తున్న షర్మిల గత కొంతకాలంగా ప్రత్యక్ష రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉండడం చర్చనీయాంశమైంది. ముఖ్యంగా దేశవ్యాప్తంగా ‘నీట్’ పేపర్ లీక్ అంశంపై నిరసనలు కొనసాగుతున్న సమయంలో ఆమె గైర్హాజరుపై ప్రశ్నలు తలెత్తగా, సోషల్ మీడియా ద్వారా మాత్రం స్పందిస్తూ వచ్చారు. తాజాగా శస్త్రచికిత్స కారణంగానే ఆమె రాజకీయ కార్యక్రమాలకు దూరంగా ఉన్నట్లు స్పష్టమైంది. ప్రస్తుతం ఆమె ఆరోగ్యం మెరుగుపడుతున్న నేపథ్యంలో త్వరలోనే పూర్తి ఆరోగ్యంతో తిరిగి ప్రజాక్షేత్రంలోకి, పార్టీ కార్యక్రమాల్లోకి అడుగుపెడతారని కాంగ్రెస్ శ్రేణులు, అభిమానులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

# ఎన్నికలకు గుడ్‌బై చెప్పిన సిద్ధరామయ్య

**2028 అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేయబోనని కాంగ్రెస్ సీనియర్ నేత ప్రకటన**
**రాజకీయాలు కలుషితమయ్యాయని, నిజాయితీగా కొనసాగడం కష్టమని వ్యాఖ్య**
**వయసు, ఆరోగ్య కారణాలనూ నిర్ణయానికి కారణంగా వెల్లడింపు**
**ఎన్నికలకు దూరమైనా ప్రజా జీవితంలో కొనసాగుతానని స్పష్టీకరణ**
**రాజకీయ భవిష్యత్తుపై మరోసారి చర్చకు దారితీసిన వ్యాఖ్యలు**

**బెంగళూరు, జులై 26 (జై భీమ్ న్యూస్) :**

కర్ణాటక మాజీ ముఖ్యమంత్రి, కాంగ్రెస్ సీనియర్ నేత సిద్ధరామయ్య 2028 అసెంబ్లీ ఎన్నికల్లో తాను పోటీ చేయబోనని ప్రకటిస్తూ ఎన్నికల రాజకీయాల నుంచి వైదొలుగుతున్నట్లు వెల్లడించారు. అయితే ప్రజా జీవితానికి దూరం కాదని, ప్రజల సమస్యలపై చురుకుగా స్పందిస్తూ సేవలు కొనసాగిస్తానని స్పష్టం చేశారు. మండ్య జిల్లాలోని కేఆర్‌పేటలో నిర్వహించిన కార్యక్రమంలో కార్యకర్తలను ఉద్దేశించి మాట్లాడిన ఆయన, ప్రస్తుతం రాజకీయాలు తీవ్రంగా కలుషితమయ్యాయని, నిజాయితీతో రాజకీయాలు చేయడం రోజురోజుకూ కష్టంగా మారుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. 2028 నాటికి తన వయసు 82 సంవత్సరాలకు చేరుకుంటుందని, ఆరోగ్యపరంగా కూడా గతంలా పనిచేసే పరిస్థితి ఉండకపోవచ్చని పేర్కొన్నారు. ఆయన ప్రకటనతో అక్కడున్న కార్యకర్తలు, అభిమానులు తీవ్ర నిరాశ వ్యక్తం చేస్తూ మరో పదేళ్లు రాజకీయాల్లో కొనసాగాలని కోరినా, తన నిర్ణయం మారదని సిద్ధరామయ్య స్పష్టం చేశారు. అనంతరం ఈ విషయాన్ని సామాజిక మాధ్యమ వేదిక ‘ఎక్స్’ ద్వారా కూడా మరోసారి ధ్రువీకరిస్తూ, ఎన్నికల్లో పోటీ చేయకపోయినా ప్రజల కష్టసుఖాల్లో భాగస్వామిగా ఉంటానని పేర్కొన్నారు. వరుణ నియోజకవర్గ ప్రజలు మరోసారి పోటీ చేయాలని కోరుతున్నప్పటికీ, ఎన్నికల రాజకీయాలకు దూరంగా ఉండాలనే నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. గత ఎన్నికల పరిస్థితులను ప్రస్తావిస్తూ ఒకప్పుడు ప్రజలే అభ్యర్థులను ఆర్థికంగా ఆదరించి గెలిపించేవారని, ప్రస్తుతం ఎన్నికలు అత్యంత ఖర్చుతో కూడుకున్న ప్రక్రియగా మారిపోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. 1978లో తాలూకా బోర్డు సభ్యుడిగా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించిన సిద్ధరామయ్య 2028 నాటికి ప్రజా జీవితంలో 50 ఏళ్లు పూర్తి చేసుకోనున్నారు. ఈ సుదీర్ఘ ప్రయాణంలో ఎన్నో విజయాలు, పరాజయాలు ఎదురైనా తాను నమ్మిన సిద్ధాంతాలకు, అంతరాత్మకు విరుద్ధంగా ఎప్పుడూ వ్యవహరించలేదని చెప్పారు. కర్ణాటక ప్రజలు తనపై చూపిన ఆదరణకు జీవితాంతం రుణపడి ఉంటానని, మిగిలిన జీవితాన్ని ప్రజాసేవకే అంకితం చేస్తానని వెల్లడించారు. రెండు పర్యాయాలుగా ఎనిమిదేళ్లకుపైగా కర్ణాటక ముఖ్యమంత్రిగా పనిచేసిన సిద్ధరామయ్య, 2013 నుంచి 2018 వరకు పూర్తి కాలం సీఎం బాధ్యతలు నిర్వహించగా, అనంతరం 2023 నుంచి 2026 వరకు మరోసారి ముఖ్యమంత్రిగా సేవలందించారు. గతంలోనూ ఎన్నికల రాజకీయాల నుంచి తప్పుకుంటానని పలుమార్లు ప్రకటించిన ఆయన తాజా వ్యాఖ్యలు రాష్ట్ర రాజకీయాల్లో మరోసారి చర్చనీయాంశంగా మారాయి.

# ఘనంగా ఎర్రోళ్ల ప్రవీణ్ జన్మదిన వేడుకలు









**సేవా కార్యక్రమాలలో ప్రత్యేక ముద్ర వేసుకున్న ఎర్రోళ్ల ప్రవీణ్**
**స్నేహానికి చక్కని నిర్వచనం ఎర్రోళ్ల ప్రవీణ్**
**ప్రతి పుట్టినరోజు ప్రత్యేకమే అవన్నీ ప్రజాసేవకే అంకితం**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

ఆత్మీయతకు ఆప్తులు స్నేహానికి చక్కని నిర్వచనం నా ప్రియమైన సోదరుడు ఎర్రోళ్ల ప్రవీణ్ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేసి ఆనంద భరితుల్ని చేశామని డాక్టర్ బరిగెల శివ తన ప్రియమైన సోదరుడు ఎర్రోళ్ల ప్రవీణ్ పుట్టినరోజు వేడుకల్లో తన అభిమానాన్ని కనపరిచారు. మా శ్రేయోభిలాషి ప్రియమైన సోదరుడు ఎర్రోళ్ల ప్రవీణ్ యువతకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ సేవా కార్యక్రమాల్లో ముందుండే ఆయనకు ఆయుష్షుతోపాటు, ఆనందం అభివృద్ధిని విధాలుగా తోడుండాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షిస్తూ మీ డాక్టర్ బరిగెల శివ, జై భీమ్ టీవీ ఫౌండర్ చైర్మన్ ఆధ్వర్యంలో, స్నేహితులు, అభిమానులు, యువత శ్రేయోభిలాషుల సమక్షంలో జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ప్రవీణ్ నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, మరెన్నో విజయాలను సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటూ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేస్తున్నాము. పుట్టినరోజు వేడుకల్లో పాల్గొన్న ఆత్మీయులు అమరేందర్ క్రైమ్ బ్రాంచ్ శివ సిఐడి, సాయి అడ్వకేట్, స్యామ్, రవి, సాయి, వెంకట్, మధు,మిత్ర బృందం పాలొగొన్నారు.

# పెద్ది ఆరోగ్యం పట్ల అపోహాలు వద్దు

**నిలకడగా కోరుకుంటున్నా మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి.**
**నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య బులిటెన్ వివరాలు**

**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

ఉమ్మడి వరంగల్ జిల్లా నర్సంపేట నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆదివారం ఉదయం ఒకసారిగా చాతి నొప్పికిగురై . గుండెపోటు రావడంతో అనారోగ్య పాలయ్యారని తన ఆరోగ్యం పట్ల సోషల్ మీడియాలో భిన్నాభిప్రాయాలతో కూడిన వార్తలు ప్రచారాలు జరిగినప్పటికీ పెద్ది ఆరోగ్యానికి ఏలాంటి కలత చెందాల్సిన అవసరం లేదంటూ ఇప్పటికే వైద్యులు పలుమార్లు ప్రకటనలు చేయడంతో పాటు ఎప్పటికప్పుడు మాజీ శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి హెల్త్ బులిటెన్ విడుదల చేస్తుండడం తెలంగాణ ప్రజలకు నర్సంపేట ప్రజలకు ఆనందాన్ని కలిగిస్తుంది.ప్రఖ్యాత డాక్టర్ మమతా రెడ్డి చేసిన ప్రయత్నం పెద్ద సుదర్శన్ రెడ్డి ప్రాణాలను కాపాడిందని డాక్టర్ వృత్తికే గర్వకారణమైన సేవలందించిన డాక్టర్ మమతారెడ్డిని ప్రతి ఒక్కరూ అభినందిస్తున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య విషయాలు గమనించగా....

**అవయవాల పనితీరు:**

ఉదయం 8:00 గంటల నుండి రాత్రి 9:00 గంటల వరకు ఉన్న సమాచారం ప్రకారం, రోగి యొక్క గుండె మూత్రపిండాల (కిడ్నీ) పనితీరు మెరుగ్గా ఉంది. బిపి కూడా బిపి సపోర్ట్ మెడిసిన్ తో నార్మల్‌గా మెయింటెన్ అవుతోంది. బిపి మూత్రవిసర్జన (యూరిన్ అవుట్‌పుట్) సరిగ్గా ఉన్నందున భయపడాల్సిన అవసరం లేదని డాక్టర్ తెలిపారు. ఉపిరితిత్తులలో సమస్య: లంగ్స్‌లో ఇన్ఫెక్షన్ ఉండటంతో పాటు రక్తం గడ్డకట్టింది (థ్రాంబోసిస్). రోహిణి హాస్పిటల్‌లోనే ఆ రక్తపు గడ్డను దాదాపు క్లియర్ చేయడం జరిగింది. ఇంకా ఏమైనా గడ్డలు మిగిలి ఉంటే యశోద హాస్పిటల్ వైద్యులు తొలగిస్తారు.

**సిపిఆర్, వెంటిలేటర్:**

కార్డియాక్ అరెస్ట్ కావడం వల్ల తొమ్మిది సార్లు సిపిఆర్ చేయాల్సి వచ్చింది. ఆ తర్వాత వెంటిలేటర్‌పై ఉంచి హైదరాబాద్‌కి షిఫ్ట్ చేశారు.

**బ్రెయిన్ ఫంక్షనింగ్ (మెదడు పనితీరు):**

సిపిఆర్ తొమ్మిది సార్లు చేసినప్పుడు మెదడుకు రక్తప్రసరణ కొంత తగ్గే అవకాశం ఉంటుంది. మెదడు పనితీరు పూర్తిగా ఎలా ఉందో సరిగ్గా అసెస్ చేయడానికి 24 నుండి 48 గంటల సమయం పడుతుంది. అయితే ప్రస్తుతం కంటి కదలికలు, చేతి కదలికల ఉన్నందున మెదడు చురుకుగానే ఉందని, డాక్టర్ తన అనుభవం ప్రకారం రోగి క్షేమంగా బయటపడతారని ధైర్యం చెప్పారు.

**అపోహలు / ఫేక్ న్యూస్:**

పేపర్లు సోషల్ మీడియాలో ఎక్మో గురించి వస్తున్న వార్తలన్నీ నిజం కావు. వాటిని నమ్మవద్దని డాక్టర్ స్పష్టం చేశారు.

**అప్‌డేట్స్:**

ప్రస్తుతం. వైద్యుల నుంచి ప్రతి గంటకు హెల్త్ అప్‌డేట్స్ లభిస్తాయి.

# పరారీలో ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్‌కృష్ణారెడ్డి

**వాస్తవ విషయాలపై విచారణ జరగాలి**
**అన్యాయంగా ట్రైనీ ఐపీఎస్ ఉదయ్ కృష్ణారెడ్డిని ఇబ్బందులు పెడుతున్నారా !**
**కేసు విషయంలో ఆధారాలు గోప్యంగా ఎందుకు ఉంచుతున్నారు**
**ఉదయ్ కృష్ణారెడ్డిని అరెస్టు చేయడమే లక్ష్యమా !**
**నిజమైన ఆధారాలను న్యాయస్థానంతో పాటు ప్రజలకు తెలపండి**
**ఆరోపణలు నిజమైతే కఠినంగా శిక్షించండి**

**హైదరాబాద్ జై భీమ్ డెస్క్:-**

మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారిపై లైంగిక వేధింపులకు పాల్పడిన ఆరోపణలతో ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్‌కృష్ణారెడ్డిపై పోలీసులు కేసు నమోదు చేశారు. బాధిత మహిళా ట్రైనీ ఐపీఎస్ అధికారి ఇచ్చిన ఫిర్యాదు మేరకు సంబంధిత చట్టాల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. కేసు నమోదు అనంతరం ఉదయ్‌కృష్ణారెడ్డి పరారీలో ఉన్నట్లు సమాచారం. గత రెండు రోజులుగా ఆయనకు నోటీసులు అందజేయడానికి పోలీసులు ప్రయత్నిస్తున్నప్పటికీ, హైదరాబాద్‌లో ఆయన పేర్కొన్న రెండు చిరునామాల్లోనూ ఆచూకీ లభించలేదు. దీంతో ఆయన కోసం ప్రత్యేక బృందాలు గాలింపు చర్యలు చేపట్టినట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై పోలీసులు అన్ని కోణాల్లో దర్యాప్తు కొనసాగిస్తుండగా, ఉదయ్‌కృష్ణారెడ్డి ఆచూకీ కోసం ప్రయత్నాలు ముమ్మరం చేశారు. కేసుకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా వెల్లడికావాల్సి ఉంది.

# ఎమ్మెల్యే, ఎంపీ వయసు 21 ఏళ్లకు తగ్గించాలి

**యువతకు చట్టసభల్లో మరిన్ని అవకాశాలు కల్పించాలని సీఎం రేవంత్ ప్రతిపాదన**
**21 ఏళ్లకే ఐఏఎస్, మేయర్లు అవుతున్నప్పుడు ఎమ్మెల్యేలు ఎందుకు కాదని ప్రశ్న**
**ఆగస్టులో అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి పంపనున్న తెలంగాణ ప్రభుత్వం**
**గుజరాత్‌తో సమానంగా తెలంగాణ అభివృద్ధికి సహకరించాలని కేంద్రానికి విజ్ఞప్తి**
**జెన్-జీ తరానికి రాజకీయ ప్రాతినిధ్యం పెంచాల్సిన అవసరాన్ని ప్రస్తావించిన సీఎం**

**హైదరాబాద్, జూలై 26 (జై భీమ్ న్యూస్) :**

శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయోపరిమితిని ప్రస్తుతం ఉన్న 25 ఏళ్ల నుంచి 21 ఏళ్లకు తగ్గించాలని తెలంగాణ ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. యువతకు చట్టసభల్లో విస్తృత అవకాశాలు కల్పించాలనే ఉద్దేశంతో ఈ ప్రతిపాదన చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఐఏఎన్ఎస్‌కు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడుతూ 21 ఏళ్లకే యువత ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా, మేయర్లుగా, జిల్లా పంచాయతీ చైర్‌పర్సన్‌లుగా బాధ్యతలు చేపడుతున్నప్పుడు, ఎమ్మెల్యేలు, ఎంపీలుగా పోటీ చేసే అవకాశం ఎందుకు ఇవ్వకూడదని ప్రశ్నించారు. దేశ జనాభాలో దాదాపు 30 శాతం ఉన్న జెన్-జీ తరానికి చట్టసభల్లో ప్రాతినిధ్యం కల్పించాల్సిన అవసరం ఉందని, వారు ఎమ్మెల్యేలు, ఎంపీలు, మంత్రులుగా పనిచేసే అవకాశం కల్పించాలన్నారు. ఈ అంశంపై ఆగస్టు మొదటి వారంలో రాష్ట్ర శాసనసభ, శాసనమండలి ప్రత్యేక సమావేశాలు నిర్వహించి, వయోపరిమితి తగ్గింపునకు మద్దతుగా తీర్మానం ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్లు వెల్లడించారు. గతంలో మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ ఓటు హక్కు వయసును 21 నుంచి 18 ఏళ్లకు తగ్గించిన విషయాన్ని గుర్తు చేసిన ఆయన, ఇప్పుడు ఎన్నికల్లో పోటీ చేసే కనీస వయసును తగ్గించే సమయం వచ్చిందన్నారు. ఇదే సందర్భంగా తెలంగాణ అభివృద్ధి అంశాన్ని ప్రస్తావిస్తూ రీజనల్ రింగ్ రోడ్, మెట్రో రైలు, మూసీ నది అభివృద్ధి వంటి కీలక ప్రాజెక్టులపై కేంద్రం తుది నిర్ణయాలు తీసుకోవాల్సి ఉందన్నారు. ప్రధాని నరేంద్ర మోదీ గుజరాత్‌కు ఇచ్చిన ప్రాధాన్యతతోనే తెలంగాణ అభివృద్ధికీ సహకరించాలని విజ్ఞప్తి చేశారు. వికసిత భారత్ లక్ష్య సాధనలో తెలంగాణ 10 శాతం వాటా అందించేందుకు రాష్ట్రం సిద్ధంగా ఉందని పేర్కొన్నారు. ప్రస్తుతం దేశంలో లోక్‌సభ, శాసనసభ ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీస వయసు 25 సంవత్సరాలు కాగా, రాజ్యసభ, శాసనమండలి ఎన్నికల్లో పోటీ చేయడానికి కనీస వయోపరిమితి 30 సంవత్సరాలుగా అమలులో ఉంది.

# కేంద్ర విద్యాశాఖ పగ్గాలు ప్రహ్లాద్ జోషికి

**విద్యాశాఖ మంత్రిగా బాధ్యతల స్వీకరణ**
**ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాతో కీలక మార్పు**
**విద్యార్థి ఆందోళనల నేపథ్యంలో బాధ్యతల అప్పగింత**
**ప్రధాని మోదీకి కృతజ్ఞతలు తెలిపిన జోషి**
**విద్యారంగ అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తానని హామీ**

**న్యూఢిల్లీ, జూలై 26 (జై భీమ్ న్యూస్) :**

కేంద్ర నూతన విద్యాశాఖ మంత్రిగా సీనియర్ బీజేపీ నేత ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ శనివారం తన పదవికి రాజీనామా చేసిన తర్వాత ఈ కీలక శాఖ అదనపు బాధ్యతలను ప్రహ్లాద్ జోషికి అప్పగించారు. నీట్ పేపర్ లీక్ వ్యవహారాన్ని నిరసిస్తూ 36 రోజులుగా ఢిల్లీలోని జంతర్ మంతర్ వద్ద విద్యార్థులు ఆందోళనలు చేపట్టిన నేపథ్యంలో ఏర్పడిన పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ధర్మేంద్ర ప్రధాన్ ప్రధాని నరేంద్ర మోదీకి రాజీనామా సమర్పించినట్లు 'ఎక్స్' వేదికగా వెల్లడించారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం విద్యాశాఖ బాధ్యతలను ప్రహ్లాద్ జోషికి అప్పగించింది. బాధ్యతలు స్వీకరించిన అనంతరం జోషి సోషల్ మీడియా ద్వారా స్పందిస్తూ, తనపై విశ్వాసం ఉంచి ఈ బాధ్యతలను అప్పగించిన ప్రధాని నరేంద్ర మోదీకి కృతజ్ఞతలు తెలిపారు. వినయంతో, కర్తవ్యనిష్ఠతో ఈ బాధ్యతలను నిర్వర్తిస్తానని పేర్కొన్నారు. కర్ణాటకకు చెందిన ప్రహ్లాద్ జోషి ధార్వాడ్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి ఐదుసార్లు ఎంపీగా ఎన్నికయ్యారు. గతంలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేసిన ఆయన, 2024 ఎన్నికల అనంతరం వినియోగదారుల వ్యవహారాలు, పునరుత్పాదక ఇంధన శాఖలను కూడా నిర్వహించారు. ప్రస్తుతం కేంద్ర విద్యాశాఖ బాధ్యతలు చేపట్టడంతో విద్యారంగంలో చేపట్టబోయే చర్యలపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

## డాక్టర్ రవీందర్ అంతిమయాత్రలో పాల్గొని పాడె మోసిన కేయూ రిజిస్ట్రార్ వి. రామచంద్రం

### నివాళులర్పించిన కాకతీయ యూనివర్సిటీ కుటుంబం



**చిన్న కోడెపాక, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

కాకతీయ యూనివర్సిటీ కామర్స్ విభాగంలో కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహించిన డాక్టర్ రవీందర్ మృతికి సంతాపంగా యూనివర్సిటీ కుటుంబం ఆయన స్వగ్రామమైన చిన్నకొడేపాకకు చేరుకుని ఘనంగా నివాళులర్పించింది. ఈ సందర్భంగా మానవత్వానికి నిదర్శనంగా కాకతీయ యూనివర్సిటీ రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం స్వయంగా డాక్టర్ రవీందర్ పాడెను మోసి అందరి హృదయాలను కదిలించారు. రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రంతో పాటు ప్రొఫెసర్ బి. వెంకట్రామ్ రెడ్డి, ఆఫీసర్ ఆన్ స్పెషల్ డ్యూటీ, అధ్యాపకులు, అధ్యాపకేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు (రిసెర్చ్ స్కాలర్స్), విద్యార్థులు కలిసి డాక్టర్ రవీందర్ భౌతికకాయానికి పుష్పాంజలి ఘటించి అంతిమయాత్రలో పాల్గొన్నారు. డాక్టర్ రవీందర్ పాడెను రిజిస్ట్రార్ స్వయంగా భుజాన మోసిన దృశ్యం అక్కడున్న వారిని భావోద్వేగానికి గురి చేసింది. సహచర అధ్యాపకుడి పట్ల ఆయన చూపిన గౌరవం, ఆప్యాయత, మానవీయత అందరి ప్రశంసలను అందుకుంది. అనంతరం డాక్టర్ రవీందర్ కుటుంబ సభ్యులను పరామర్శించిన రిజిస్ట్రార్ ప్రొఫెసర్ వి. రామచంద్రం, ప్రొఫెసర్ బి. వెంకట్రామ్ రెడ్డి మరియు ఇతర యూనివర్సిటీ అధికారులు వారికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ విషాదాన్ని తట్టుకునే ధైర్యాన్ని భగవంతుడు కుటుంబ సభ్యులకు ప్రసాదించాలని ఆకాంక్షించారు. డాక్టర్ రవీందర్ విద్యార్థుల పట్ల అంకితభావంతో పనిచేసిన అధ్యాపకుడిగా ఎప్పటికీ గుర్తుండిపోతారని, ఆయన మరణం కాకతీయ యూనివర్సిటీకి తీరని లోటని పలువురు అధ్యాపకులు, విద్యార్థులు అభిప్రాయపడ్డారు.

## భద్రాద్రి కొత్తగూడెంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం

### పార్టీ బలోపేతం, సామాజిక న్యాయ సాధనపై నాయకుల దిశానిర్దేశం






**భద్రాద్రి కొత్తగూడెం, 26,జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో ఆదివారం టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కార్యవర్గ సమావేశం ఘనంగా నిర్వహించారు. ఈ సమావేశంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర చైర్మన్, మానకొండూరు శాసన సభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ ముఖ్య అతిథిగా పాల్గొని పార్టీ బలోపేతం, సామాజిక న్యాయం, ఎస్సీ వర్గాల అభ్యున్నతికి చేపట్టాల్సిన కార్యాచరణపై రాష్ట్ర నాయకులకు దిశానిర్దేశం చేశారు. ఈ సమావేశానికి అశ్వరావుపేట శాసన సభ్యులు జారే ఆదినారాయణ, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు లక్ష్మీ ప్రసన్న హాజరై పార్టీ సంస్థాగత నిర్మాణం, ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పిలుపునిచ్చారు. సమావేశంలో టీపీసీసీ ఎస్సీ సెల్ రాష్ట్ర కమిటీ వైస్ చైర్మన్ డాక్టర్ మడికొండ శ్రీను, కాంగ్రెస్ సీనియర్ నాయకుడు భీమ వినయ్ తో పాటు రాష్ట్ర, జిల్లా స్థాయి నాయకులు, ఎస్సీ సెల్ ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడం, ఎస్సీ వర్గాల సమస్యలను ప్రభుత్వ దృష్టికి తీసుకెళ్లడం, సామాజిక న్యాయం సాధనకు కాంగ్రెస్ పార్టీ కట్టుబడి పనిచేస్తుందని పేర్కొన్నారు. రానున్న రాజకీయ పరిణామాలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా కృషి చేయాలని సూచించారు. సమావేశంలో పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత విస్తరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమాలు, ఎస్సీ సెల్ బలోపేతం తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించి పలు కీలక నిర్ణయాలు తీసుకున్నట్లు నాయకులు తెలిపారు.

## ఈ పండ్లు తింటే జీవితంలో గుండె జబ్బులు రావ్..

నేటి కాలంలో ఆరోగ్యంగా ఉండటం పెను సవాలే. మారిన జీవన శైలి, అనారోగ్యకరమైన ఆహారం ఆరోగ్య సమస్యలను పెంచుతున్నాయి. ముఖ్యంగా ప్రస్తుత రోజుల్లో ప్రతి ఒక్కరినీ హడలెత్తిస్తున్న ప్రధాన సమస్య గుండె సమస్యలు. వయసుతో సంబంధం లేకుండా ప్రతి ఒక్కరూ దీని బారీన పడుతున్నారు. నేటి కాలంలో గుండె జబ్బులు పిల్లల నుంచి వృద్ధుల వరకు అందరినీ ప్రభావితం చేస్తున్నాయి. ఇప్పటికే ఎంతో మంది యువకులు, చిన్న పిల్లలు గుండెపోటుతో మృతి చెందారు. దీనికంతటికీ కారణం మనం తినే ఆహారాలు, మన తప్పుడు దిన చర్యలే కారణం అంటున్నారు నిపుణులు. అందువల్ల, గుండె జబ్బులను ఎలా నివారించాలో నిపుణులు కొన్ని సలహాలు ఇస్తున్నారు. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి సరైన ఆహారం చాలా అవసరం. గుండె ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి దోహదం చేసే 5 రకాల పండ్లు ఇవే. బ్లూబెర్రీస్‌లో ఆంథోసైనిన్లు ఉంటాయి.

# బీజేపీ ఎస్సీ మోర్చా నూతన అధ్యక్షుడిగా ఆశంగారి సురేష్ నియామకం



భారతీయ జనతా పార్టీ
అల్విన్ కలనీ డివిజన్ (124)
శేరిలింగంపల్లి అసెంబ్లీ, రంగారెడ్డి జిల్లా (అర్బన్)

BHARTIYA JANATA PARTY
ALLWYN COLONY DIVISION - 124
Serilingampally Assembly
Rangareddy Dist (Urban)

BLOCK NO.180, JAYASHANKER COLONY, YELLAMMABANDA, KUKATPALLY, HYDERABAD - 72.
CELL: 8143331142, EMAIL: RAJUDIGITALS22@GMAIL.COM

Chinnagalola Raju
President

Date: 25-July-2026

**Press Release**
Allwyn Colony Division Morcha Presidents

| # | Designation | Name | Mobile |
|---|---|---|---|
| 1 | BJYM President | Ranga Prakash | 8520021672 |
| 2 | Mahila Morcha President | Chekuri Anitha | 9989489367 |
| 3 | OBC Morcha President | Ch. Narasimha | 9959190887 |
| 4 | S.C Morcha President | A. Suresh | 9848707088 |
| 5 | Minority Morcha President | Shaik Chand Pasha | 9505929399 |

Chinnagalola Raju
President



### దళితులు, బడుగు బలహీన వర్గాల అభ్యున్నతే లక్ష్యం - ఆశంగారి సురేష్

**కూకట్‌పల్లి, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

భారతీయ జనతా పార్టీ సంస్థాగత బలోపేతంలో భాగంగా ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్ బీజేపీ ఎస్సీ మోర్చా అధ్యక్షుడిగా ఆశంగారి సురేష్‌ను నియమిస్తూ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చిన్న గాలోల్ల రాజు అధికారిక నియామక లేఖను శనివారం అందజేశారు. ఈ సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు ఆశంగారి సురేష్‌కు అభినందనలు తెలియజేసి, శుభాకాంక్షలు తెలిపారు. నియామకానంతరం ఆశంగారి సురేష్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి పార్టీ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర, జిల్లా, నియోజకవర్గ, డివిజన్ స్థాయి నాయకత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ తనకు ఇచ్చిన బాధ్యతను అత్యంత నిబద్ధతతో నిర్వహిస్తూ ఎస్సీ మోర్చాను మరింత బలోపేతం చేయడానికి కృషి చేస్తానని అన్నారు. డివిజన్ పరిధిలోని దళితులు, ఎస్సీలు, బడుగు, బలహీన వర్గాల సమస్యలను గుర్తించి వాటి పరిష్కారానికి అధికారుల దృష్టికి తీసుకెళ్లడంతో పాటు అవసరమైతే ప్రజాస్వామ్య బద్ధంగా పోరాటాలు కూడా నిర్వహిస్తామని పేర్కొన్నారు. ప్రజలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు చేరేలా కృషి చేయడంతో పాటు ప్రతి కాలనీ, ప్రతి బస్తీలో పార్టీ కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తామని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ ఆశయాల సాధనే తమ ప్రధాన లక్ష్యమని పేర్కొన్న సురేష్, సామాజిక న్యాయం, సమాన అవకాశాలు, ప్రజాస్వామ్య విలువల పరిరక్షణ కోసం బీజేపీ కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో దేశంలో సామాజిక, ఆర్థిక, సంక్షేమ రంగాల్లో అమలవుతున్న పథకాలను ప్రజలకు చేరవేసేందుకు ఎస్సీ మోర్చా కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఉమ్మడి ఆల్విన్ కాలనీ డివిజన్‌లో పార్టీని మరింత బలోపేతం చేయడంతో పాటు యువత, మహిళలు, దళిత వర్గాలను పెద్ద ఎత్తున బీజేపీలోకి ఆహ్వానించి సభ్యత్వ నమోదు కార్యక్రమాలను విస్తృతంగా చేపడతామని వెల్లడించారు. ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు నిరంతరం శ్రమిస్తానని తెలిపారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని బూత్ స్థాయి నుంచి పార్టీ నిర్మాణాన్ని మరింత పటిష్టం చేసి, బీజేపీ అభ్యర్థుల విజయానికి ప్రతి కార్యకర్తతో కలిసి అహర్నిశలు కృషి చేస్తామని పేర్కొన్నారు. ప్రజల విశ్వాసాన్ని సంపాదించి, డివిజన్ అభివృద్ధికి తోడ్పడే విధంగా పార్టీ కార్యక్రమాలను నిర్వహిస్తామని చెప్పారు. ఈ నియామకంతో డివిజన్‌లోని బీజేపీ ఎస్సీ మోర్చా కార్యకలాపాలు మరింత వేగవంతం అవుతాయని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ఆశంగారి సురేష్ నాయకత్వంలో దళితుల సమస్యల పరిష్కారానికి, పార్టీ విస్తరణకు కొత్త ఊపు లభిస్తుందని వారు పేర్కొన్నారు.

## ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లో బీజేపీకి కొత్త ఊపు

### 13 మంది నాయకులకు కీలక బాధ్యతలు
### క్షేత్రస్థాయిలో పార్టీ విస్తరణకు కార్యాచరణ ప్రారంభం
### సామాజిక సేవ, సంస్థాగత బలోపేతం, ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన లక్ష్యం: డివిజన్ అధ్యక్షుడు చిన్నగాలోల్ల రాజు

**కూకట్‌పల్లి, జూలై 26 (జై భీమ్ న్యూస్)**

క్షేత్రస్థాయిలో భారతీయ జనతా పార్టీని మరింత బలోపేతం చేయడం, పార్టీ సిద్ధాంతాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లడం, ప్రతి బూత్‌ను పార్టీకి బలమైన కేంద్రంగా తీర్చిదిద్దడం లక్ష్యంగా శేర్లింగంపల్లి నియోజకవర్గంలోని ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లో సంస్థాగత పునర్వ్యవస్థీకరణ చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా డివిజన్‌కు చెందిన 13 మంది పార్టీ నాయకులు, క్రియాశీల కార్యకర్తలకు వివిధ మోర్చాలు, విభాగాలు, అనుబంధ కమిటీలలో కీలక బాధ్యతలను అప్పగిస్తూ డివిజన్ బీజేపీ అధ్యక్షుడు చిన్నగాలోల్ల రాజు అధికారిక నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో పార్టీ నాయకులు, సీనియర్ కార్యకర్తలు, యువ నాయకులు, మహిళా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నాయకులను శాలువాలతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలియజేశారు. పార్టీ జెండాలు, నినాదాల మధ్య జరిగిన ఈ కార్యక్రమం కార్యకర్తల్లో నూతన ఉత్సాహాన్ని నింపింది. నియామక పత్రాలను అందజేసిన అనంతరం డివిజన్ అధ్యక్షుడు చిన్నగాలోల్ల రాజు మాట్లాడుతూ, పార్టీ కోసం అంకితభావంతో పనిచేసే కార్యకర్తలే భారతీయ జనతా పార్టీకి అసలైన బలం అని అన్నారు. అలాంటి కార్యకర్తలకు సముచిత గుర్తింపు ఇవ్వడం పార్టీ సంప్రదాయమని పేర్కొన్నారు. బాధ్యతలు పొందిన ప్రతి నాయకుడు ప్రజల్లోకి వెళ్లి పార్టీ సిద్ధాంతాలను వివరించడంతో పాటు ప్రజా సమస్యల పరిష్కారంలో ముందుండాలని సూచించారు. పార్టీ బలోపేతం కేవలం ఎన్నికల సమయానికే పరిమితం కాకుండా సంవత్సరమంతా ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా కార్యక్రమాలు నిర్వహించాలని ఆయన కోరారు. ప్రతి కాలనీ, ప్రతి బస్తీ, ప్రతి పోలింగ్ బూత్‌లో పార్టీ నిర్మాణాన్ని పటిష్టం చేయడంతో పాటు బూత్ కమిటీలను మరింత చురుకుగా తీర్చిదిద్దాలని సూచించారు. డివిజన్‌లోని దళితులు, ఎస్సీలు, బీసీలు, బడుగు, బలహీన వర్గాల ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు గుర్తించి వాటి పరిష్కారానికి ప్రభుత్వ అధికారులతో సమన్వయం చేస్తామని తెలిపారు. అవసరమైతే ప్రజాస్వామ్యబద్ధమైన ఉద్యమాల ద్వారా ప్రజల హక్కుల సాధన కోసం పోరాటాలు నిర్వహిస్తామని స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలపై ప్రతి ఇంటికి అవగాహన కల్పించి అర్హులైన లబ్ధిదారులకు అవి అందేలా పార్టీ కార్యకర్తలు ప్రత్యేకంగా కృషి చేయాలని సూచించారు. యువతను రాజకీయంగా చైతన్యవంతులను చేయడం, మహిళలకు పార్టీ నిర్మాణంలో మరింత ప్రాధాన్యం కల్పించడం, సేవా కార్యక్రమాల ద్వారా ప్రజల విశ్వాసాన్ని సంపాదించడం, సామాజిక బాధ్యతతో పనిచేయడం ప్రతి నాయకుడి లక్ష్యంగా ఉండాలని చిన్నగాలోల్ల రాజు పేర్కొన్నారు. రక్తదాన శిబిరాలు, ఆరోగ్య శిబిరాలు, మొక్కల నాటకం, పారిశుద్ధ్య కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ పథకాలపై అవగాహన సదస్సులు వంటి సేవా కార్యక్రమాలను నిరంతరం



నిర్వహించాలని పిలుపునిచ్చారు. రానున్న గ్రేటర్ హైదరాబాద్ కార్పొరేషన్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని ప్రతి కార్యకర్త ఇంటింటికీ వెళ్లి ప్రజలతో మమేకం కావాలని, కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని సూచించారు. పార్టీ పట్ల ప్రజల్లో మరింత విశ్వాసాన్ని పెంపొందించే విధంగా ప్రతి నాయకుడు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. నూతనంగా బాధ్యతలు చేపట్టిన నాయకులు మాట్లాడుతూ, పార్టీ తమపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని, అప్పగించిన బాధ్యతలను నిబద్ధతతో నిర్వర్తిస్తామని తెలిపారు. పార్టీ విస్తరణ, సభ్యత్వ నమోదు, యువతను ఆకర్షించడం, ప్రజా సమస్యల పరిష్కారం, సేవా కార్యక్రమాల నిర్వహణలో ముందుండి పనిచేస్తామని హామీ ఇచ్చారు. ఈ నియామకాలతో ఆల్విన్ కాలనీ 124వ డివిజన్‌లో పార్టీ కార్యకలాపాలకు కొత్త దిశ లభిస్తుందని, సంస్థాగత నిర్మాణం మరింత బలోపేతం అవుతుందని పార్టీ నాయకులు ఆశాభావం వ్యక్తం చేశారు. ముఖ్యంగా దళితులు, బడుగు, బలహీన వర్గాల అభ్యున్నతి, యువత భాగస్వామ్యం, మహిళల సాధికారత, ప్రజా సమస్యల పరిష్కారం వంటి అంశాల్లో నూతన బృందం సమర్థవంతంగా పనిచేస్తుందని విశ్వాసం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డివిజన్‌కు చెందిన సీనియర్ బీజేపీ నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, మహిళా మోర్చా నాయకులు, యువ మోర్చా ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, అభిమానులు పాల్గొని నూతనంగా నియమితులైన 13 మంది నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

## ఉమ్మడి ఖమ్మం హ్యాండ్‌బాల్ అసోసియేషన్ చైర్మన్‌గా మెండెం కిరణ్ కుమార్

### ఏకగ్రీవంగా ఎన్నిక.. క్రీడారంగ అభివృద్ధికి కృషి చేస్తానన్న హామీ

**ఖమ్మం, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ఉమ్మడి ఖమ్మం జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ చైర్మన్‌గా ప్రముఖ విద్యావేత్త, రైట్ ఛాయిస్ అకాడమీ అధినేత మెండెం కిరణ్ కుమార్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఖమ్మంలోని సితార గ్రాండ్‌లో ఆదివారం నిర్వహించిన ఉమ్మడి జిల్లా హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సర్వసభ్య సమావేశం, నూతన కార్యవర్గ ఎన్నికల్లో సభ్యులందరూ ఏకగ్రీవంగా ఆయనను చైర్మన్‌గా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా సమావేశంలో పాల్గొన్న సభ్యులు మాట్లాడుతూ, గత పదేళ్లుగా మెండెం కిరణ్ కుమార్ విద్య, ఉపాధి, క్రీడా రంగాల్లో యువతకు మార్గదర్శకుడిగా నిలుస్తూ విశేష సేవలు అందిస్తున్నారని కొనియాడారు. ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల యువతకు నాణ్యమైన విద్య, పోటీ పరీక్షల శిక్షణ, ఉపాధి అవకాశాల కల్పనతో పాటు క్రీడల పట్ల ఆసక్తిని పెంపొందించడంలో ఆయన చేస్తున్న సేవలు అభినందనీయమని పేర్కొన్నారు. హ్యాండ్‌బాల్ వంటి ప్రతిభకు ప్రాధాన్యమున్న క్రీడను జిల్లా స్థాయిలో మరింత విస్తరించేందుకు మెండెం కిరణ్ నాయకత్వం ఎంతో దోహదపడుతుందని సభ్యులు విశ్వాసం వ్యక్తం చేశారు. జిల్లాలోని పాఠశాలలు, కళాశాలలు, గ్రామీణ ప్రాంతాల్లో హ్యాండ్‌బాల్ క్రీడను మరింత ప్రోత్సహించే కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఎన్నిక అనంతరం మెండెం కిరణ్ కుమార్ మాట్లాడుతూ, తనపై విశ్వాసం ఉంచి చైర్మన్‌గా ఎన్నుకున్న అసోసియేషన్ సభ్యులందరికీ కృతజ్ఞతలు తెలిపారు. తనకు అప్పగించిన బాధ్యతను నిబద్ధతతో నిర్వహిస్తూ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హ్యాండ్‌బాల్ క్రీడాభివృద్ధికి ప్రత్యేక కార్యాచరణ రూపొందిస్తానని చెప్పారు. జిల్లాలోని మారుమూల గ్రామాల నుంచి ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి వారికి నాణ్యమైన శిక్షణ అందించేలా ప్రత్యేక శిబిరాలు నిర్వహిస్తామని తెలిపారు. రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీలకు క్రీడాకారులను సిద్ధం చేయడంతో పాటు అవసరమైన కోచింగ్, మౌలిక సదుపాయాలు, క్రీడా సామగ్రి అందించేందుకు కృషి చేస్తామని వెల్లడించారు. యువతలో క్రీడాస్ఫూర్తిని పెంపొందించేందుకు పాఠశాలలు, కళాశాలల స్థాయిలో హ్యాండ్‌బాల్ పోటీలను విస్తృతంగా నిర్వహించడంతో పాటు ప్రతిభ కనబరిచిన క్రీడాకారులకు ప్రోత్సాహక కార్యక్రమాలు చేపడతామని చెప్పారు. ప్రభుత్వం, క్రీడా సంస్థలు, దాతల సహకారంతో జిల్లాలో హ్యాండ్‌బాల్ క్రీడను రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ ఎన్నికల్లో అసోసియేషన్ అధ్యక్షుడిగా అశోక్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిగా వరికూటి మోహన్, కోశాధికారిగా కోపెల తంభి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఎన్నికల ప్రక్రియను జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ అబ్జర్వర్ ఎండీ గౌస్, రాష్ట్ర హ్యాండ్‌బాల్ అసోసియేషన్ సభ్యుడు రమేష్, ఒలింపిక్ అసోసియేషన్ అబ్జర్వర్ ఉప్పల్ రెడ్డి పర్యవేక్షించారు. నూతన కార్యవర్గ సభ్యులను జిల్లాలోని వివిధ క్రీడా సంఘాల ప్రతినిధులు, కోచ్‌లు, క్రీడాకారులు, క్రీడాభిమానులు అభినందిస్తూ, వారి నాయకత్వంలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలో హ్యాండ్‌బాల్ క్రీడ మరింత అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. కొత్త కార్యవర్గం క్రీడాకారుల సంక్షేమం, ప్రతిభావంతుల ప్రోత్సాహం, జిల్లా స్థాయిలో క్రీడా మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతుందనే ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.



# శ్రీ రాఘవేంద్ర గిరి మహారాజ్ ఆశీస్సులతో శ్రీ వారాహి నవరాత్రి ఉత్సవాలు

**దేశ శాంతి - కుటుంబ శ్రేయస్సు కోసం**
**మంచిర్యాలలో వైభవంగా నిర్వహణ**

**మంచిర్యాల, జై భీమ్ న్యూస్**

దేశంలో శాంతి, ప్రజల సుఖసంతోషాలు, కుటుంబాల శ్రేయస్సు, సనాతన ధర్మ పరిరక్షణ కోసం మంచిర్యాల పట్టణంలోని ముకురం చౌరస్తా వద్ద గల శ్రీ విశ్వనాథ స్వామి దేవాలయంలో నిర్వహిస్తున్న శ్రీ వారాహి మాత నవరాత్రి మహోత్సవాలు భక్తిశ్రద్ధల మధ్య అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. కాశీ ఆవాహన అఖాడాకు చెందిన అవధూత, దత్త గురువు శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర గిరి మహారాజ్ వారి దివ్య ఆశీస్సులు, మార్గదర్శకత్వంలో జరుగుతున్న ఈ ఉత్సవాలు ప్రతిరోజూ వందలాది మంది భక్తులను ఆకర్షిస్తూ ఆధ్యాత్మిక చైతన్యాన్ని నింపుతున్నాయి. నవరాత్రి ఉత్సవాల సందర్భంగా ప్రతిరోజూ శ్రీ వారాహి మాతకు విశేష అలంకరణలు, మహాభిషేకాలు, మహాహోమాలు, చండీ పారాయణాలు, వేద మంత్రోచ్చారణలు, ప్రత్యేక అర్చనలు, కుంకుమార్చనలు, దీపారాధనలు భక్తిశ్రద్ధలతో నిర్వహిస్తున్నారు. ఆలయ ప్రాంగణమంతా వేదఘోషలు, మంగళవాయిద్యాలు, భజనలు, అమ్మవారి నామస్మరణతో మారుమోగుతూ భక్తిపారవశ్యాన్ని కలిగిస్తోంది. భక్తులు పెద్ద సంఖ్యలో ఆలయానికి చేరుకుని శ్రీ వారాహి మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు స్వీకరిస్తున్నారు. ఉత్సవాల్లో భాగంగా నిర్వహించిన శ్రీ వారాహి మాత మహాహోమం అత్యంత వైభవంగా జరిగింది. వేద పండితులు వేద మంత్రాల నడుమ విశేష క్రతువులు నిర్వహించి దేశ శాంతి, లోకకల్యాణం, ప్రజల ఆయురారోగ్యాలు, కుటుంబాల సుఖశాంతులు, వ్యవసాయాభివృద్ధి, సకాలంలో వర్షాలు కురవాలని ప్రత్యేక పూర్ణాహుతులు సమర్పించారు. మహాహోమంలో పాల్గొన్న భక్తులు అమ్మవారి అనుగ్రహం కోసం ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా శ్రీ శ్రీ శ్రీ రాఘవేంద్ర గిరి మహారాజ్ భక్తులను ఉద్దేశించి మాట్లాడుతూ, శ్రీ వారాహి మాత జగజ్జనని, ఆదిశక్తి స్వరూపిణి. అమ్మవారిని నిష్ఠతో, భక్తిశ్రద్ధలతో ఆరాధించిన వారికి ధైర్యం, ఆత్మవిశ్వాసం, ఆరోగ్యం, ఐశ్వర్యం, విజయాలు సిద్ధిస్తాయి. ధర్మాన్ని ఆచరిస్తూ సత్యం, సేవ, దైవభక్తిని జీవితంలో భాగంగా చేసుకున్న వారిపై అమ్మవారి అనుగ్రహం ఎల్లప్పుడూ ఉంటుంది అని అన్నారు. సమాజంలో శాంతి, సామరస్యం, మానవీయ విలువలు పెంపొందాలంటే ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మికతను అలవర్చుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రతి కుటుంబంలో దైవచింతన పెరిగితే సుఖశాంతులు నెలకొని, సమాజంలో పరస్పర ప్రేమాభిమానాలు, సోదరభావం మరింత బలపడతాయని పేర్కొన్నారు. యువత భారతీయ సంస్కృతి, సంప్రదాయాలు, సనాతన ధర్మ విలువలను పరిరక్షించాలని, దేవాలయాలు కేవలం పూజా స్థలాలుగా కాకుండా ఆధ్యాత్మిక చైతన్యానికి, సమాజ సేవకు కేంద్రాలుగా నిలవాలని సూచించారు. ఉత్సవాల్లో పాల్గొన్న భక్తులు మహాగురువు ఆశీర్వాదాలు పొందడంతో పాటు శ్రీ వారాహి మాతకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ కమిటీ సభ్యులు భక్తులకు తీర్థప్రసాదాలు పంపిణీ చేసి, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడగా, ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. ఈ ఉత్సవాలకు మహాగురువు వారి పర్సనల్ కో ఆర్డినేటర్ (తెలంగాణ) విద్యాసాగర్ కాందారి సమన్వయం వహించారు. కార్యక్రమ నిర్వాహకులు లావణ్య--మనోహర్, శ్రీనివాస్, సుమలత--నాగరాజు, సువర్ణ--శ్రవణ్, అడ్వకేట్ సాయిలు (నిజామాబాద్), అంకేశ్వరపు రామచందర్ రావు, అరుణ --పూర్ణచందర్, రచర్ల కుమార్ తదితరులతో పాటు ఆలయ కమిటీ సభ్యులు, పీఠం ప్రతినిధులు, వేద పండితులు, ప్రజాప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని ఉత్సవాలను విజయవంతం చేశారు. నవరాత్రి మహోత్సవాలు మరికొన్ని రోజుల పాటు ప్రత్యేక హోమాలు, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, అన్నదాన సేవలు, విశేష పూజలతో కొనసాగనున్నట్లు నిర్వాహకులు తెలిపారు. శ్రీ వారాహి మాత అనుగ్రహంతో దేశంలో శాంతి, ప్రజల్లో ఐక్యత, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు నెలకొనాలని భక్తులు ప్రార్థించారు.



# పెట్రోల్ పోసి నిప్పంటించి వ్యక్తి హత్య కేసు ఛేదించిన వరంగల్ పోలీసులు

**ఏడుగురు నిందితుల అరెస్టు.. మరో నిందితుడు పరారీలో**



**వరంగల్, 26 జూలై 2026 (జై భీమ్ క్రైమ్ న్యూస్)**

వరంగల్ జిల్లా గీసుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలో సంచలనం సృష్టించిన అడుపు మహేష్ హత్య కేసును పోలీసులు వేగంగా ఛేదించారు. ఈ కేసులో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి న్యాయస్థానం ఆదేశాల మేరకు జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించినట్లు వరంగల్ పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత ఐపీఎస్ వెల్లడించారు. పోలీసుల కథనం ప్రకారం, ఎనుమాముల ఎన్‌టీఆర్ నగర్‌కు చెందిన అడుపు మహేష్ (45) వ్యాపారం చేసేవాడు. అతని భార్య అడుపు నాగలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు. గతంలో ఒక హత్య కేసులో యావజ్జీవ కారాగార శిక్ష అనుభవించి బెయిల్‌పై విడుదలైన పత్తి కుమారస్వామి అలియాస్ కుమార్, తనపై తప్పుడు ప్రచారం చేస్తూ స్థానిక ప్రజాప్రతినిధి వద్ద తన రాజకీయ ప్రాధాన్యతను దెబ్బతీస్తున్నాడనే అనుమానంతో మహేష్‌పై పాత కక్ష పెంచుకున్నాడు. ఈ కక్షతో కుమారస్వామి తన అనుచరులు గంధం నరేష్, జన్ను మధు, పిట్ల శ్రీనివాస్ అలియాస్ బండి శ్రీను, లాసాని రాంసాయి, టోని సంజయ్య, పోతారం శివకుమార్‌తో కలిసి మహేష్‌ను హత్య చేసేందుకు కుట్ర పన్నాడు. మరో నిందితుడు సురేష్ ప్రస్తుతం పరారీలో ఉన్నట్లు పోలీసులు తెలిపారు. ఈ నెల 18వ తేదీ రాత్రి 9 నుంచి 10 గంటల మధ్య పరిమళ కాలనీ రోడ్ నంబర్--2 వద్ద మహేష్‌పై నిందితులు పెట్రోల్ పోసి నిప్పంటించారు. తీవ్ర గాయాలపాలైన మహేష్‌ను ఆస్పత్రికి తరలించగా, చికిత్స పొందుతూ జూలై 19న రాత్రి 7 గంటలకు మృతి చెందాడు. ఈ ఘటనపై గీసుగొండ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్ విచారణ చేపట్టారు. నిందితులను త్వరితగతిన పట్టుకునేందుకు ప్రత్యేక పోలీసు బృందాలను ఏర్పాటు చేసి విస్తృతంగా గాలింపు చర్యలు చేపట్టారు. దర్యాప్తులో ఏడుగురు నిందితులను అరెస్టు చేసి జ్యుడీషియల్ రిమాండ్‌కు తరలించగా, పరారీలో ఉన్న మరో నిందితుడి కోసం గాలింపు కొనసాగుతోంది. ఈ కేసు దర్యాప్తును వేగంగా పూర్తి చేసి, నిందితులకు న్యాయస్థానం ద్వారా కఠిన శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని పోలీస్ కమిషనర్ ఎన్. శ్వేత తెలిపారు. కేసు ఛేదనలో ప్రతిభ కనబరిచిన మామూనూరు ఏసీపీ వెంకట్, టాస్క్‌ఫోర్స్ ఏసీపీ మధుసూదన్, దర్యాప్తు అధికారి విశ్వేశ్వర్, టాస్క్‌ఫోర్స్ ఇన్‌స్పెక్టర్లు బాబులాల్, సుబ్బారెడ్డి, దేవేందర్, శ్రీధర్‌తో పాటు గీసుగొండ పోలీస్ స్టేషన్, టాస్క్‌ఫోర్స్ సిబ్బందిని వరంగల్ పోలీస్ కమిషనర్ అభినందించారు.

# రాష్ట్రవ్యాప్తంగా నేటి నుంచి మూడు రోజుల విత్తన మేళా

**రైతు వేదికల్లో నాణ్యమైన విత్తనాల విక్రయం**
**ప్రత్యామ్నాయ పంటల సాగుపై శాస్త్రవేత్తల సూచనలు**

**హైద్రాబాద్, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**




తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా జూలై 27 నుంచి 29వ తేదీ వరకు మూడు రోజులపాటు విత్తన మేళా నిర్వహించనున్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాల ప్రతి మండల కేంద్రంలోని రైతు వేదికల్లో ఈ కార్యక్రమాన్ని చేపట్టనున్నట్లు వ్యవసాయ శాఖ వెల్లడించింది. రైతులకు నాణ్యమైన విత్తనాలను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు, వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా పంటల సాగుపై అవగాహన కల్పించడమే ఈ మేళా ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఎల్‌నినో ప్రభావాన్ని దృష్టిలో ఉంచుకుని తక్కువ నీటితో సాగు చేయగల ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహించేందుకు ప్రతి రైతు వేదికలో నాలుగు నుంచి ఐదు ప్రత్యేక కౌంటర్లను ఏర్పాటు చేయనున్నారు. ఈ కౌంటర్ల ద్వారా రైతులకు నాణ్యమైన, ధృవీకరించిన విత్తనాలను అందజేయడంతో పాటు వాటి వినియోగంపై అవసరమైన సూచనలు కూడా ఇవ్వనున్నారు. విత్తన మేళాలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, శ్రీ కొండా లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వవిద్యాలయం, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మిల్లెట్స్ రీసెర్చ్, ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆయిల్‌సీడ్స్ రీసెర్చ్, కృషి విజ్ఞాన కేంద్రాల శాస్త్రవేత్తలు పాల్గొని రైతులకు శాస్త్రీయ సలహాలు అందించనున్నారు. పంటల ఎంపిక, వాతావరణ పరిస్థితులకు అనుగుణమైన సాగు విధానాలు, నీటి పొదుపు పద్ధతులు, ఆధునిక వ్యవసాయ సాంకేతికతలపై రైతులకు అవగాహన కల్పించనున్నారు. అలాగే ఆయా విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థలు సిఫారసు చేసిన నాణ్యమైన విత్తనాలను ప్రత్యేక కౌంటర్ల ద్వారా రైతులకు అందుబాటులో ఉంచనున్నారు. అదేవిధంగా వ్యవసాయ విస్తరణ అధికారులు, మండల వ్యవసాయ అధికారులు, సహాయ వ్యవసాయ సంచాలకులు, జిల్లా వ్యవసాయ అధికారులు, ఉద్యాన శాఖ అధికారులు రైతులకు పంటల ఎంపిక, విత్తనాల నాణ్యత, సాగు విధానాలు, నీటి యాజమాన్యం, పంటల సంరక్షణ తదితర అంశాలపై సమగ్ర మార్గదర్శకత్వాన్ని అందించనున్నారు. రాష్ట్రంలోని రైతులందరూ తమ సమీప రైతు వేదికలో నిర్వహించే విత్తన మేళాలో అధిక సంఖ్యలో పాల్గొని, శాస్త్రవేత్తలు, వ్యవసాయ అధికారుల సూచనల మేరకు తమ ప్రాంతానికి అనువైన పంటలను ఎంపిక చేసుకోవాలని, నాణ్యమైన విత్తనాలను కొనుగోలు చేసి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ సంచాలకులు డాక్టర్ బి. గోపి, ఐఏఎస్ పిలుపునిచ్చారు.

## ఈ సమస్యలు ఉన్నవారు ఖర్జూర పండ్లు తినకూడదు..!

ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు. ఖర్జూరం తినడం వల్ల ఆరోగ్యానికి సంబంధించిన అనేక తీవ్రమైన సమస్యలు తొలగిపోతాయి. అందుకే ఆరోగ్య నిపుణులు ప్రతి ఒక్కరూ తమ ఆహారంలో ఖర్జూరాన్ని చేర్చుకోవాలని సలహా ఇస్తారు. నిపుణుల ప్రకారం.. సరైన మోతాదులో సరైన విధానంలో ఈ డ్రై ఫ్రూట్‌ను ఆహార ప్రణాళికలో చేర్చుకుంటే మొత్తం ఆరోగ్యం చాలా వరకు మెరుగుపడుతుంది. అయితే, ఖర్జూరం తినడం వల్ల కొందరి ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం కూడా పడవచ్చు. అందువల్ల కొన్ని సందర్భాల్లో ఈ వారు ఖర్జూరాన్ని ఆహారంలో తీసుకోకుండా ఉండాలి. ఆరోగ్య నిపుణుల ప్రకారం కిడ్నీ సంబంధిత వ్యాధులతో బాధపడుతున్నట్లయితే అలాంటి పరిస్థితిలో ఆరోగ్య నిపుణుల సలహా తీసుకోకుండా ఖర్జూరాన్ని మీ ఆహార ప్రణాళికలో భాగం చేయకూడదు.

# బీఎస్పీ రాష్ట్ర కార్యాలయంలో ఘనంగా 'రిజర్వేషన్ డే' వేడుకలు

**ఛత్రపతి సాహు మహారాజ్ సేవలను స్మరించిన బీఎస్పీ నేతలు**
**బహుజన రాజ్య స్థాపనే మహనీయులకు నిజమైన నివాళి: రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్**



**హైదరాబాద్, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

బహుజన్ సమాజ్ పార్టీ (బీఎస్పీ) రాష్ట్ర కార్యాలయంలో ఆదివారం రిజర్వేషన్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు ఇబ్రాం శేఖర్ పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పార్టీ నాయకులు, కార్యకర్తలు మహనీయుల ఆశయాలను స్మరించుకుంటూ రిజర్వేషన్ వ్యవస్థ ప్రాముఖ్యతపై చర్చించారు. ఈ సందర్భంగా ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ, దేశంలో సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం తమ జీవితాలను అంకితం చేసిన మహాత్మా జ్యోతిరావు పూలే, ఛత్రపతి సాహు మహారాజ్, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్, బీఎస్పీ వ్యవస్థాపకుడు కాన్షీరాం వంటి మహనీయుల సేవలను ప్రతి తరం స్మరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. వారు చూపిన మార్గంలో నడుస్తూ బహుజన సమాజానికి రాజకీయ, సామాజిక, ఆర్థిక సాధికారత కల్పించడమే వారికి అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. 1902 జూలై 26న కొల్హాపూర్ సంస్థానంలో ఛత్రపతి సాహు మహారాజ్ ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ వర్గాలకు విద్య, ప్రభుత్వ ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ చారిత్రాత్మక ఉత్తర్వులు జారీ చేశారని గుర్తు చేశారు. భారతదేశంలో రిజర్వేషన్ విధానానికి అది ఒక చారిత్రక మైలురాయిగా నిలిచిందన్నారు. ఆ చారిత్రక నిర్ణయాన్ని స్మరించుకుంటూ ప్రతి సంవత్సరం జూలై 26ను బహుజన సమాజం, ముఖ్యంగా బీఎస్పీ 'రిజర్వేషన్ డే'గా నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతోందని తెలిపారు. దేశంలో రాజ్యాంగబద్ధంగా కల్పించిన రిజర్వేషన్లను పరిరక్షించడం ప్రతి బహుజనుడి బాధ్యత అని ఇబ్రాం శేఖర్ అన్నారు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, మైనారిటీ వర్గాల హక్కులను కాపాడేందుకు బీఎస్పీ నిరంతరం పోరాటం చేస్తుందని, సామాజిక న్యాయం సాధించే వరకు తమ ఉద్యమం కొనసాగుతుందని స్పష్టం చేశారు. అనంతరం పార్టీ నాయకులు సాహు మహారాజ్ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించి ఆయన సేవలను కొనియాడారు. బహుజన సమాజ అభ్యున్నతి కోసం మహనీయులు చేసిన త్యాగాలు, వారి ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అవసరాన్ని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బీ. ఈశ్వర్, చీఫ్ జోన్ ఇన్‌చార్జ్ దాగిల్ల దయానంద్, రాష్ట్ర కోశాధికారి ఎన్. ప్రణయ్, మహబూబ్‌నగర్ పార్లమెంట్ ఇన్‌చార్జిలు జీ. గంగాధర్, బీ. జంగయ్య ముదిరాజ్, జిల్లా అధ్యక్షుడు రాంచందర్, అసెంబ్లీ అధ్యక్షుడు శ్రీకాంత్, సికింద్రాబాద్ అసెంబ్లీ అధ్యక్షుడు జే. ఈశ్వర్‌తో పాటు పలువురు రాష్ట్ర, జిల్లా నాయకులు, పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు. కార్యక్రమం

# బలాకా, విజయామాతగా పూజలందుకున్న భద్రకాళి అమ్మవారు




**వరంగల్, 26 జూలై 2026(జై భీమ్ న్యూస్)**

వరంగల్ మహానగరంలోని చారిత్రక ప్రసిద్ధిగాంచిన శ్రీ భద్రకాళీ దేవస్థానంలో నిర్వహిస్తున్న శాకంభరీ నవరాత్రి మహోత్సవాలు ఆదివారం పన్నెండవ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం నిత్యాహ్నిక కార్యక్రమాలు నిర్వహించిన అనంతరం తిథి మండల దేవతాయజనంలో భాగంగా ప్రత్యేక పూజలు వైభవంగా నిర్వహించారు. కాళీ క్రమాన్ని అనుసరించి అమ్మవారి ఉత్సవమూర్తుల్లో ఇచ్ఛాశక్తి స్వరూపిణిగా బలాకా దేవిని, షోడశీ క్రమాన్ని అనుసరించి జ్ఞానశక్తి స్వరూపిణిగా విజయామాతను సుందరంగా అలంకరించి విశేష పూజారాధనలు నిర్వహించారు. అలంకార దర్శనానికి భక్తులు అధిక సంఖ్యలో తరలివచ్చి అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకున్నారు. దశమహావిద్యలలో ఆద్యవిద్య అయిన కాళీ సపర్యా క్రమంలో ద్వాదశి తిథికి అధిదేవతగా బలాకా అమ్మవారిని ఆరాధిస్తారని ఆలయ ప్రధానార్చకులు భద్రకాళి శేషు తెలిపారు. బలాకా అమ్మవారు భక్తుల శత్రువులపై పిడుగుల వర్షం కురిపించి శత్రునాశనం చేస్తారని, విజయామాత భక్తులకు విజయం, కార్యసిద్ధిని ప్రసాదిస్తుందని ఆయన వివరించారు. అందువల్ల శత్రు నాశనం, విజయ ప్రాప్తి కోసం భక్తులు ఈ రెండు స్వరూపాలను ప్రత్యేకంగా ఆరాధిస్తారని పేర్కొన్నారు. ఆదివారం సెలవు రోజు కావడంతో ఉదయం నుంచే పెద్ద సంఖ్యలో భక్తులు ఆలయానికి చేరుకుని భద్రకాళీ అమ్మవారి దర్శనం చేసుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయి ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమాలను ఆలయ కార్యనిర్వహణాధికారి రామల సునీత పర్యవేక్షించారు.

జై భీమ్ POWER OF PEOPLE

# హనుమకొండలో సివిల్ సర్వీసెస్ అర్హత పరీక్ష నిర్వహణ

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత కోచింగ్ అర్హత పరీక్ష విజయవంతం



**హన్మకొండ, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఆధ్వర్యంలో ఉచిత సివిల్ సర్వీసెస్ కోచింగ్‌కు సంబంధించిన అర్హత పరీక్ష ఆదివారం హనుమకొండలో విజయవంతంగా నిర్వహించారు. దేశ అత్యున్నత సివిల్ సర్వీసుల్లో రాణించాలనే లక్ష్యంతో ఉన్న నిరుద్యోగ యువతీయువకులు పెద్ద సంఖ్యలో ఈ పరీక్షకు హాజరయ్యారు. ఆదివారం ఉదయం 10:30 గంటల నుంచి మధ్యాహ్నం 1:30 గంటల వరకు హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో పరీక్ష నిర్వహించారు. ప్రశాంత వాతావరణంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు లేకుండా అధికారులు పరీక్షను విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జ్యోతి, షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ జిల్లా అధికారి బి. నిర్మల, హైదరాబాద్ స్టడీ సర్కిల్ లైజన్ ఆఫీసర్ అప్పలస్వామి, తెలంగాణ ఎస్సీ స్టడీ సర్కిల్ ఉమ్మడి వరంగల్ జిల్లా డైరెక్టర్ డాక్టర్ కె. జగన్ మోహన్, స్టడీ సర్కిల్ ప్రతినిధి బి. కిరణ్ తదితరులు పరీక్షా కేంద్రాన్ని సందర్శించి ఏర్పాట్లను పరిశీలించారు. పరీక్ష నిర్వహణను పర్యవేక్షిస్తూ అభ్యర్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. అధికారులు మాట్లాడుతూ, సివిల్ సర్వీసులు సాధించాలనే లక్ష్యంతో ఉన్న యువత ప్రభుత్వం అందిస్తున్న ఉచిత కోచింగ్ అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. పట్టుదలతో కృషి చేస్తే అత్యున్నత సేవల్లో స్థానం సంపాదించడం సాధ్యమేనని పేర్కొన్నారు. పరీక్ష విజయవంతంగా నిర్వహించడంలో సహకరించిన అధికారులు, సిబ్బందిని అభినందించారు.

# జర్నలిస్టుల క్రికెట్ టోర్నీలో తెలంగాణ జట్టు ఛాంపియన్

ఫైనల్లో కడపపై 10 పరుగుల తేడాతో ఘన విజయం





**విజయవాడ, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

ఆంధ్రప్రదేశ్ జర్నలిస్ట్ స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో విజయవాడలో నిర్వహించిన రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రికెట్ టోర్నమెంట్‌లో తెలంగాణ జట్టు ఛాంపియన్‌గా నిలిచింది. విజయవాడలోని లయోలా కళాశాల మైదానంలో జరిగిన ఈ పోటీల్లో మొత్తం 14 జట్లు పాల్గొనగా, ఉత్కంఠభరిత పోరులో తెలంగాణ, కడప జట్లు ఫైనల్‌కు చేరుకున్నాయి. ఫైనల్ మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన తెలంగాణ జట్టు నిర్ణీత 12 ఓవర్లలో 106 పరుగులు చేసింది. అనంతరం లక్ష్యఛేదనకు దిగిన కడప జట్టు తెలంగాణ బౌలర్ల కట్టుదిట్టమైన బౌలింగ్‌ను ఎదుర్కోలేక 96 పరుగులకే పరిమితమైంది. దీంతో తెలంగాణ జట్టు 10 పరుగుల తేడాతో విజయం సాధించి ట్రోఫీని కైవసం చేసుకుంది. తెలంగాణ జట్టు విజయంలో రవికిరణ్, బొడిగె శ్రీను, మున్నా, ప్రశాంత్, శ్రీకాంత్, రామరాజు, వాజిద్, గంగాధర్, గురుప్రసాద్, రాజ్‌కుమార్, గణేష్, ఇమ్రాన్, హేమంత్, షేక్ రఫీ, ఆనంద్, రామారావు, అన్వేష్, అన్వేష్ రెడ్డి తదితర ఆటగాళ్లు అద్భుత ప్రదర్శన కనబరిచి జట్టు విజయానికి కీలక పాత్ర పోషించారు. టోర్నీలో విజేతగా నిలిచిన తెలంగాణ జట్టుకు నిర్వాహకులు ట్రోఫీని అందజేసి అభినందించారు. ఈ విజయంతో తెలంగాణ జర్నలిస్టుల జట్టుపై రాష్ట్రవ్యాప్తంగా అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

# రాత్రి భోజనంలో అన్నం తింటున్నారా?

దాదాపు ప్రతి ఇంటిలోనూ అన్నం ప్రధాన ఆహారం. చాలా మంది మధ్యాహ్నం, రాత్రి భోజనానికి అన్నం తినడానికి ఇష్టపడతారు. కానీ రాత్రిపూట అన్నం తినడం ఆరోగ్యానికి మంచిదా? అనే సందేహం పలువురికి ఉంది. ఆరోగ్య నిపుణుల అభిప్రాయం ప్రకారం.. బియ్యం మన శరీరానికి శక్తిని, అవసరమైన పోషకాలను అందిస్తున్నప్పటికీ రాత్రిపూట ఆలస్యంగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలు వస్తాయి. బియ్యంలో సాధారణంగా కార్బోహైడ్రేట్లు సమృద్ధిగా ఉంటాయి. ఇది శరీరానికి శక్తిని ఇస్తుంది. అయితే రాత్రిపూట మన శారీరక శ్రమ చాలా తక్కువగా ఉంటుంది కాబట్టి, కార్బోహైడ్రేట్ అధికంగా ఉండే ఆహారాన్ని తీసుకోవడం వల్ల అదనపు కేలరీలు పేరుకుపోతాయి. అంతేకాకుండా నిద్రలో శరీర జీవక్రియ నెమ్మదిస్తుంది. దీనివల్ల అదనపు కేలరీలను బర్న్ చేయడం కష్టమవుతుంది. ఇది కాలక్రమేణా బరువు పెరగడానికి దారితీస్తుంది. తెల్ల బియ్యం అధిక గ్లైసెమిక్ ఇండెక్స్‌ను కలిగి ఉంటాయి. దీని అర్థం ఇది రక్తంలో చక్కెర స్థాయిలను పెంచుతుంది. ముఖ్యంగా మధుమేహం లేదా ఇన్సులిన్ నిరోధకత ఉన్నవారికి రాత్రి భోజనంలో అన్నం తినడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పెరుగుతాయి.

# నర్సంపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఘనంగా రక్తదాన శిబిరం







సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ - యువ నేతాజీ ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో విజయవంతం రక్తదానం ప్రాణదానం.. యువత సేవా కార్యక్రమాల్లో ముందుండాలి: డాక్టర్ టి. భార్గవ్

**నర్సంపేట, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

నర్సంపేట పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ శతాబ్ది వసంతాల సంబరాల సందర్భంగా సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్, యువ నేతాజీ ఫౌండేషన్ - వరంగల్ సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ఘన విజయాన్ని సాధించింది. సమాజ సేవా దృక్పథంతో నిర్వహించిన ఈ శిబిరంలో యువకులు పెద్ద ఎత్తున స్వచ్ఛందంగా పాల్గొని రక్తదానం చేశారు. ఈ కార్యక్రమాన్ని ప్రభుత్వ ఆసుపత్రి మెడికల్ ఆఫీసర్ డాక్టర్ టి. భార్గవ్, సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గొంగళ్ళ అశోక్, ప్రముఖ బ్లడ్ డోనర్, బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) సంయుక్తంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా డాక్టర్ టి. భార్గవ్ మాట్లాడుతూ, "రక్తదానం అనేది ఒక మహోన్నతమైన మానవతా సేవ. ఒక యూనిట్ రక్తం ముగ్గురు ప్రాణాలను కాపాడే శక్తి కలిగి ఉంటుంది. ప్రమాదాలు, అత్యవసర శస్త్రచికిత్సలు, ప్రసవాలు, థలసేమియా వంటి వ్యాధులతో బాధపడుతున్న వారికి రక్తం ఎంతో అవసరం. అలాంటి సమయంలో స్వచ్ఛందంగా రక్తదానం చేసే ప్రతి ఒక్కరు సమాజానికి ఆదర్శప్రాయులు" అని అన్నారు. యువత సామాజిక బాధ్యతను గుర్తించి ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. ఆరోగ్యవంతులైన ప్రతి ఒక్కరూ క్రమం తప్పకుండా రక్తదానం చేయడం ద్వారా అనేక మంది ప్రాణాలను కాపాడవచ్చని సూచించారు. సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గొంగళ్ళ అశోక్ మాట్లాడుతూ, సంస్థ స్థాపన నుంచి అనేక సామాజిక సేవా కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని, శతాబ్ది వసంతాల సంబరాల సందర్భంగా నిర్వహించిన ఈ రక్తదాన శిబిరానికి యువత నుంచి విశేష స్పందన లభించడం ఆనందంగా ఉందన్నారు. భవిష్యత్తులో కూడా ప్రజలకు ఉపయోగపడే సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా చేపడతామని తెలిపారు. యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్ మాట్లాడుతూ, రక్తదానం ద్వారా తెలియని వ్యక్తికి కొత్త జీవితాన్ని అందించే అవకాశం లభిస్తుందని పేర్కొన్నారు. యువతలో సేవా భావాన్ని పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు) మాట్లాడుతూ, ప్రతి ఆరోగ్యవంతుడు కనీసం సంవత్సరానికి రెండు లేదా మూడు సార్లు రక్తదానం చేయాలని సూచించారు. రక్తానికి ప్రత్యామ్నాయం లేదని, అవసరమైన సమయంలో స్వచ్ఛంద రక్తదాతలే ఎంతోమంది ప్రాణాలను కాపాడుతున్నారని అన్నారు. శిబిరంలో రక్తదానం చేసిన యువకులను నిర్వాహకులు, బ్లడ్ బ్యాంక్ సిబ్బంది ప్రత్యేకంగా అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. రక్తదాతల సేవా స్ఫూర్తిని కొనియాడుతూ భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాల్లో పాల్గొనాలని కోరారు. ఈ కార్యక్రమంలో సంఘమిత్ర యూత్ ఆర్గనైజేషన్ అధ్యక్షుడు గొంగళ్ళ అశోక్, యువ నేతాజీ ఫౌండేషన్ వరంగల్ అధ్యక్షుడు కొత్తకొండ అరుణ్ కుమార్, బ్లడ్ డోనర్ అండ్ బ్లడ్ మోటివేటర్, వరంగల్ పోలీస్ కానిస్టేబుల్ కన్నె రాజు (స్విమ్మర్ రాజు), గొంగళ్ళ రాణి, రక్తదాతలు తోట రవి, చేపూరి ప్రశాంత్, జ్యోతుల నాగేష్, సురేష్, రాకేష్, రాము, రాజు, అజయ్, శ్రీకాంత్, సతీష్, కార్తీక్, రామ్ చరణ్, శివమణి, బ్లడ్ బ్యాంక్ ల్యాబ్ టెక్నీషియన్ నాంపల్లి శ్రీనివాస్, స్టాఫ్ నర్స్ హిమబిందు, స్వామితో పాటు పలువురు స్వచ్ఛంద రక్తదాతలు, యువకులు, వైద్య సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ఉద్యమ మేధావికి అంతిమ వీడ్కోలు

నేలకొరిగిన నిండు మేధావి డాక్టర్ ఒంటేరు రవీందర్.
సౌమ్యుడు, మృదుశీలి అత్యంత పరిజ్ఞానవంతుడు.
విద్యా బోధనలో సాటిలేని పండితుడు.
దుక్కసాగరంలో డాక్టర్ ఓ రవీందర్ కుటుంబం.
చిన్నపిల్లలను చూసి చలించిపోతున్న సమాజం.
బోరున విలపిస్తున్న తోటి అధ్యాపకులు.
డా. ఒంటేరు రవీందర్ అకాల మరణం - కుటుంబానికి న్యాయం చేయాలి
కాకతీయ విశ్వవిద్యాలయం, కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం.





**హైదరాబాద్ జై భీమ్ న్యూస్:-**

కాకతీయ విశ్వవిద్యాలయంలో నిండు మేధావి నేలకొరిగాడని కాంట్రాక్ట్ అధ్యాపక సంఘం బాధ్యులు రోదన వినిపిస్తున్నారు.23 సంవత్సరాల కాలం పాటు అంతులేని విద్యా బోధనలు అందించిన డాక్టర్ ఓ రవీందర్ అకాల మరణం అధ్యాపక మేధావులను తీవ్రంగా కలిసి వేసిందని వాపోయారు.ప్రభుత్వాలు మారుతున్న కాంట్రాక్ట్ పార్ట్ టైం అధ్యాపకుల జీవితాలకు భద్రత లేకుండా పోతుంది ఉద్యోగ భద్రత కల్పించకపోవడం వల్లనే కాంట్రాక్ట్ పార్ట్ టైం అధ్యాపకులు ఒక్కొక్కరుగా మానసిక ఒత్తిడితో నేలకొరుగుతున్నారని తీవ్రంగా వేదన పడుతున్నారు.కొన్ని సందర్భాల్లో కాంట్రాక్టు పార్ట్ టైం అధ్యాపకులకు అన్ని విధాల మేలు చేయడానికి విశ్వవిద్యాలయ పరిధిలోని పాలకమండలి సమూహము ఆమోదంతో నిర్ణయించి ప్రభుత్వంతో సంప్రదింపులు చేస్తే సరిపోతుందని అలా కాకుండా సంవత్సరాల కాలం పాటు మేధావులను వేధిస్తూ ప్రాణాలు పోయేంతవరకు కాలయాపన చేస్తున్నారని కాంట్రాక్టు సంఘం అధ్యాపకులు ఆరోపిస్తున్నారు. అంత్యక్రియల్లో పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర విశ్వవిద్యాలయాల్లో దశాబ్దాలుగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అధ్యాపకులు ఉద్యోగ భద్రత లేక, తీవ్ర మానసిక ఒత్తిడి మధ్య విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వాలు, ఉన్నత విద్యా శాఖ, విశ్వవిద్యాలయాల నిర్లక్ష్యం వల్ల వేలాది మంది అధ్యాపకుల జీవితాలు అభద్రతలో కొనసాగుతున్నాయి. ఈ క్రమంలో కాకతీయ విశ్వవిద్యాలయం వాణిజ్య వ్యాపార నిర్వహణ విభాగంలో 20 సంవత్సరాలకు పైగా కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా సేవలందించిన, ఉన్నత విద్యార్హతలు కలిగిన డా. ఒంటేరు రవీందర్ అకాల మరణం అధ్యాపక లోకాన్ని తీవ్రంగా కలచివేసింది.

**కుటుంబ పరిస్థితి..**

డా. రవీందర్ మరణంతో ఆయన కుటుంబం తీవ్ర ఆర్థిక, మానసిక సంక్షోభంలో ఉంది. ఆయనకు 5వ తరగతి చదువుతున్న కుమారుడు, 9వ తరగతి చదువుతున్న కుమార్తె ఉన్నారు. కుటుంబానికి ప్రధాన ఆధారాన్ని కోల్పోయిన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారింది. డా. రవీందర్ భార్య కూడా అదే విభాగంలో పార్ట్‌టైమ్ అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా ప్రస్తుతం విధులు నిర్వహిస్తున్నారు. ఆమెకు ఇప్పటికే బోధనా అనుభవం ఉండటం వల్ల ఆమెను శాశ్వత అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా నియమించడం పరిపాలనా పరంగా కూడా సులభమైన, న్యాయబద్ధమైన నిర్ణయం.

**మా ప్రధాన డిమాండ్లు**

1. మానవతా ప్రాతిపదికన నియామకం: డా. ఒంటేరు రవీందర్ భార్యను, ప్రస్తుతం పనిచేస్తున్న అదే విభాగంలో శాశ్వత అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా వెంటనే నియమించాలి.

2. ఆర్థిక సహాయం: వారి కుటుంబానికి తక్షణ ఆర్థిక సహాయం అందించి, ఇద్దరు చిన్నారుల విద్యాభ్యాసానికి ప్రత్యేక సహాయం ప్రకటించాలి.

3. కాంట్రాక్ట్ అధ్యాపకుల రెగ్యులరైజేషన్: రాష్ట్రంలోని అన్ని విశ్వవిద్యాలయాల్లో 20 సంవత్సరాలకు పైగా సేవలందిస్తున్న కాంట్రాక్ట్ అసిస్టెంట్ ప్రొఫెసర్లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి.

**మా విజ్ఞప్తి..**

డా. రవీందర్ భార్యకు శాశ్వత ఉద్యోగం కల్పించడం, ఆయన ఇద్దరు చిన్నారుల భవిష్యత్తుకు భరోసా కల్పించడం ఆయనకు అర్పించే నిజమైన నివాళి అవుతుంది.

ఇకనైనా ప్రభుత్వం మేల్కొని కాంట్రాక్ట్ అధ్యాపకుల సమస్యలను శాశ్వతంగా పరిష్కరించాలని కోరుతున్నాము. కాకతీయ విశ్వవిద్యాలయ కాంట్రాక్ట్ అధ్యాపకుల సంఘం.

# కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం..

## భక్తులకు ప్రయాణంలో కొత్త సౌకర్యం


**సిద్దిపేట, 16 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**

కొమురవెల్లి శ్రీ మల్లికార్జున స్వామి (మల్లన్న) దర్శనానికి వచ్చే లక్షలాది మంది భక్తులకు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న కొమురవెల్లి రైల్వే స్టేషన్ అందుబాటులోకి వచ్చింది. ఆదివారం నూతనంగా నిర్మించిన కొమురవెల్లి రైల్వే స్టేషన్‌ను కేంద్ర బొగ్గు, గనుల శాఖ మంత్రి జి. కిషన్ రెడ్డి, కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ ఘనంగా ప్రారంభించారు. సుమారు ?5.63 కోట్ల వ్యయంతో నిర్మించిన ఈ రైల్వే స్టేషన్ కొమురవెల్లి శ్రీ మల్లన్న దేవాలయానికి సుమారు మూడు కిలోమీటర్ల దూరంలో ఏర్పాటు చేశారు. దీంతో హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుంచి వచ్చే భక్తులకు రైలు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారనుంది. ప్రారంభోత్సవ కార్యక్రమంలో మాజీ గవర్నర్ బండారు దత్తాత్రేయ, రాజ్యసభ సభ్యుడు డాక్టర్ కె. లక్ష్మణ్, ఎంపీలు రఘునందన్ రావు, చామల కిరణ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ అంజిరెడ్డి తదితర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి మాట్లాడుతూ, కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభం ఈ ప్రాంత అభివృద్ధిలో ఒక చారిత్రాత్మక ఘట్టమని పేర్కొన్నారు. ఇప్పటివరకు బస్సులు, ప్రైవేట్ వాహనాలపై ఆధారపడుతూ ఇబ్బందులు ఎదుర్కొన్న భక్తులకు ఇకపై సౌకర్యవంతమైన రైలు ప్రయాణం అందుబాటులోకి వస్తుందని తెలిపారు. హైదరాబాద్ నుంచి సుమారు 110 కిలోమీటర్లు, కరీంనగర్ నుంచి 90 కిలోమీటర్ల దూరంలో ఉన్న కొమురవెల్లి క్షేత్రానికి చేరుకోవడం మరింత సులభతరం అవుతుందని చెప్పారు. కొత్త రైల్వే స్టేషన్‌తో చేర్యాల, మద్దూరు, నర్మెట్ట మండలాల ప్రజలకు కూడా మెరుగైన రైలు సౌకర్యం లభించనుంది. విద్యార్థులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు ఈ సౌకర్యాన్ని వినియోగించుకోవచ్చని, మల్లన్న దర్శనానికి వచ్చే భక్తుల ప్రయాణ వ్యయం కూడా గణనీయంగా తగ్గుతుందని మంత్రి వివరించారు. స్టేషన్‌లో 400 మీటర్ల హై లెవల్ ప్లాట్‌ఫారం, విశ్రాంతి మందిరం, టికెట్ కౌంటర్, తాగునీటి సౌకర్యం, విద్యుదీకరణ, స్థానిక సంస్కృతిని ప్రతిబింబించే చిత్రాలు, అప్రోచ్ రోడ్లు వంటి ఆధునిక వసతులను ఏర్పాటు చేశారు. అదేవిధంగా సికింద్రాబాద్--సిద్దిపేట మార్గంలో నడిచే నాలుగు డెమూ రైళ్లకు కొమురవెల్లి స్టేషన్‌లో హాల్ట్ కల్పించారు. సిద్దిపేట నుంచి వచ్చే రైళ్లు ఉదయం 6:45 గంటలకు, మధ్యాహ్నం 2:38 గంటలకు, సికింద్రాబాద్ నుంచి వచ్చే రైళ్లు మధ్యాహ్నం 12:44 గంటలకు, రాత్రి 8:04 గంటలకు కొమురవెల్లి స్టేషన్‌లో ఆగనున్నాయి. కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభంతో మల్లన్న భక్తులకు ప్రయాణం మరింత సౌకర్యవంతంగా మారడంతో పాటు ఈ ప్రాంత ఆర్థిక, సామాజిక అభివృద్ధికి కూడా కొత్త ఊతం లభించనుందని స్థానికులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.



# పుచ్చకాయలోని తెల్లని భాగం పొరబాటున ఎప్పుడైనా తినేశారా?

చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. వేసవిలో ప్రకృతి ప్రసాధించిన అద్భుత వరం పుచ్చకాయ. పండ్ల రారాజు మామిడి, లిచీ, పుచ్చకాయ వంటి అన్ని రకాల పండ్లు ఈ కాలంలో అధికంగా వస్తాయి. ముఖ్యంగా వేసవి వేడి నుంచి ఉపశమనం కలిగించడంలో పుచ్చకాయకు మించిన ప్రత్యామ్నయం మరొకటి లేదు. అయితే మనలో చాలా మందికి పుచ్చకాయలోని ఎర్రటి భాగాన్ని తినడం అలవాటు. మిగిలిన ఆకుపచ్చ తొక్కను, దానికి అంటుకున్న తెల్లటి భాగాన్ని పారేస్తుంటాం. అయితే వైద్యులు పూర్తిగా భిన్నమైన విషయం ఒకటి చెబుతున్నారు. అందేంటంటే.. పుచ్చకాయలోని తెల్లని భాగాన్ని తినడం వల్ల అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయట. ఇందులో సిట్రుల్లైన్ అనే ఒక రకమైన అనావశ్యక అమైనో ఆమ్లం ఉంటుంది. పుచ్చకాయలోని తెల్లని భాగం తినడం వల్ల శరీరంలో దీని స్థాయి పెరుగుతుంది. సిట్రులిన్ మన రక్త నాళాలను విస్తరిస్తుంది. యుఎస్ నేషనల్ లైబ్రరీ ఆఫ్ మెడిసిన్ పరిశోధన ప్రకారం సిట్రుల్లైన్ కండరాలకు ఆక్సిజన్ అందిస్తుంది. ఫలితంగా పనితీరు పెరుగుతుంది. అమెరికన్ జర్నల్ ఆఫ్ హైపర్‌టెన్షన్‌లో ప్రచురితమైన ఒక అధ్యయనం ప్రకారం.. పుచ్చకాయలోని తెలుపు, ఇతర భాగాలు పెద్దలలో అధిక రక్తపోటును నియంత్రించడంలో సహాయపడతాయి. పుచ్చకాయ తొక్కలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు అనేక ప్రయోజనాలను కలిగి ఉంటాయనే సంగతి తెలిసిన విషయమే. ఫైబర్ ప్రేగు కదలికలకు సహాయపడుతుంది. పెద్దప్రేగు క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గిస్తుంది. ఫైబర్ అధికంగా ఉండే ఆహారాలు త్వరగా కడుపు నింపుతాయి. ఎక్కువసేపు కడుపు నిండి ఉండేలా చేస్తాయి. బరువును నియంత్రించడంలో సహాయపడతాయి.



# డయాబెటిస్‌తో బాధపడుతున్నారా?

డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఈ రోజుల్లో హై బ్లడ్ షుగర్ లేదా డయాబెటిస్ సమస్య చాలా మంది వ్యక్తులలో సాధారణంగా కనిపిస్తోంది. ఈ వ్యాధికి పూర్తి స్థాయి నివారణ లేనప్పటికీ దీనిని నియంత్రణలో ఉంచడం ద్వారా ఆరోగ్యంగా ఉండవచ్చు. రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడానికి ప్రజలు అనేక రకాల ఇంటి చిట్కాలను పాటిస్తారు. మందులను ఉపయోగిస్తారు. అయితే, ఉల్లిపాయలు తినడం కూడా డయాబెటిస్ రోగులకు చాలా మేలు చేస్తుందని తెలుసుకోవడం ఆసక్తికరం. ఉల్లిపాయల్లో ఫోలేట్, విటమిన్ సి, కాల్షియం, ఐరన్, మెగ్నీషియం వంటి అనేక పోషకాలు ఉంటాయి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంలో సహాయపడతాయి. ఉల్లిపాయలను వంటలో వేసుకుని తినవచ్చు. కానీ పచ్చి ఉల్లిపాయలు తినడం ఇంకా ఎక్కువ ప్రయోజనకరం. ఉల్లిపాయల్లో ఉండే క్వెర్సెటిన్ అనే యాంటీఆక్సిడెంట్ గుణం రక్తంలో చక్కెర స్థాయిని తగ్గించడంలో సహాయపడుతుంది. దీనిని తినడం వల్ల శరీరం గ్లూకోజ్‌ను మెరుగ్గా ఉపయోగించుకుంటుంది. దీనిని క్రమం తప్పకుండా తీసుకోవడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రణలో ఉంచవచ్చు. ఉల్లిపాయల గ్లైసెమిక్ ఇండెక్స్ చాలా తక్కువగా ఉంటుంది. గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉన్న ఆహార పదార్థాలు డయాబెటిస్ రోగులకు ఎంతో మంచివి. ఇవి రక్తంలో చక్కెర స్థాయిని వేగంగా పెంచవు. అందుకే పచ్చి ఉల్లిపాయలను నిరభ్యంతరంగా తినవచ్చు. డయాబెటిస్ రోగులు కొన్నిసార్లు శరీరంలో వాపు సమస్యను ఎదుర్కొంటారు. అలాంటి సమయంలో ఉల్లిపాయలు తినడం లాభదాయకం. ఉల్లిపాయల్లోని సల్ఫర్ సమ్మేళనాలు, యాంటీ-ఇన్‌ఫ్లమేటరీ గుణాలు వాపును తగ్గించడంలో సహాయపడతాయి. కొలెస్ట్రాల్ స్థాయిని తగ్గించడంలో, బరువు తగ్గడంలో కూడా ఉల్లిపాయలు ఉపయోగపడతాయి. ఇందులో ఉండే ఫైబర్ జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. డయాబెటిస్ రోగులకు బరువును నియంత్రణలో ఉంచడం చాలా ముఖ్యం. ఉల్లిపాయలను కూరల్లో



కలిపి తినవచ్చు లేదా సలాడ్‌గా కూడా సేవించవచ్చు. డయాబెటిస్ రోగులకు ఉల్లిపాయలు ఒక సహజమైన, సులభమైన ఆహార ఎంపిక. దీనిని రోజువారీ ఆహారంలో చేర్చడం వల్ల రక్తంలో చక్కెర స్థాయిని నియంత్రించడంతో పాటు ఇతర ఆరోగ్య ప్రయోజనాలను కూడా పొందవచ్చు. అయితే ఏదైనా కొత్త ఆహారాన్ని డైట్‌లో చేర్చే ముందు వైద్యుడిని సంప్రదించడం మంచిది. ముఖ్యంగా డయాబెటిస్‌తో ఇబ్బంది పడేవారు వైద్యులను సంప్రదించాలి.

# వైద్య వృత్తి గొప్పతనాన్ని చాటిన డాక్టర్ మమతారెడ్డి

### మానవత్వానికి ప్రతీకగా నిలిచిన రోహిణి హాస్పిటల్ వైద్య బృందం

**హన్మకొండ, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



మాజీ శాసనసభ్యులు, ఉద్యమ సహచరులు పెద్ది సుదర్శన్ రెడ్డి అనారోగ్యానికి గురైన సమయంలో ఆయన ప్రాణాలను కాపాడేందుకు రోహిణి హాస్పిటల్ వైద్య బృందం చేసిన అవిశ్రాంత కృషి ప్రశంసలు అందుకుంటోంది. ముఖ్యంగా డాక్టర్ మమతారెడ్డి చూపిన అంకితభావం, సేవా తపన వైద్య వృత్తి గొప్పతనాన్ని మరోసారి సమాజానికి చాటిచెప్పిందని పలువురు కొనియాడుతున్నారు. పెద్ది సుదర్శన్ రెడ్డి ఆరోగ్య పరిస్థితి అత్యంత విషమించిన సమయంలో డాక్టర్ మమతారెడ్డి శక్తికి మించి దాదాపు తొమ్మిది సార్లు సీపీఆర్ నిర్వహిస్తూ చివరి క్షణం వరకు ఆయన ప్రాణాలను నిలబెట్టేందుకు చేసిన విశ్వప్రయత్నం వైద్య సేవల పట్ల ఆమె నిబద్ధతకు నిదర్శనంగా నిలిచిందని పేర్కొన్నారు. ప్రతి క్షణాన్ని సద్వినియోగం చేసుకుంటూ రోగి ప్రాణాలను కాపాడేందుకు ఆమె చేసిన ప్రయత్నాలు అందరి ప్రశంసలను అందుకున్నాయి. "వైద్యో నారాయణో హరి" అనే భారతీయ సంప్రదాయ సూక్తికి డాక్టర్ మమతారెడ్డి సేవలు ప్రత్యక్ష ఉదాహరణగా నిలిచాయని పలువురు అభిప్రాయపడ్డారు. తల్లిదండ్రులు జన్మనిస్తే, వైద్యులు ప్రాణాలను కాపాడి పునర్జన్మను ప్రసాదిస్తారనే విశ్వాసాన్ని ఆమె సేవలు మరోసారి బలపరిచాయని పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ మమతారెడ్డితో పాటు రోహిణి హాస్పిటల్ యాజమాన్యం, వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఉద్యోగులు అందించిన సేవలను ప్రత్యేకంగా అభినందిస్తూ వారికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ఇలాంటి సేవాభావంతో ప్రజలకు నిరంతరం అండగా నిలుస్తూ వైద్య రంగానికి మరింత గౌరవాన్ని తీసుకురావాలని ఆకాంక్షించారు.

# సోమవారం కలెక్టరేట్‌లో ప్రజావాణి నిర్వహణ: జిల్లా కలెక్టర్ డా. సత్య శారద

**వరంగల్, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



ప్రజల సమస్యలను నేరుగా స్వీకరించి, త్వరితగతిన పరిష్కరించేందుకు జిల్లా కలెక్టరేట్‌లో సోమవారం ప్రజావాణి కార్యక్రమం నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ డా. సత్య శారద ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లా స్థాయి అధికారులతో పాటు రెవెన్యూ డివిజన్ స్థాయి అధికారులు కూడా ఈ ప్రజావాణిలో తప్పనిసరిగా పాల్గొనాలని కలెక్టర్ ఆదేశించారు. ప్రజల నుంచి అందిన వినతులు, ఫిర్యాదులను సంబంధిత అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి, సత్వర పరిష్కారానికి చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రజల సమస్యల పరిష్కారానికి ప్రజావాణి ఒక వేదికగా నిలుస్తుందని పేర్కొన్న కలెక్టర్, జిల్లా ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని తమ సమస్యలను అధికారుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ప్రజల నుంచి వచ్చిన ప్రతి దరఖాస్తును పారదర్శకంగా పరిశీలించి, త్వరితగతిన పరిష్కరించేలా చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ డా. సత్య శారద తెలిపారు.

# ఆకతాయిలపై ఉక్కుపాదం..

### జన్నారంలో ఎస్ఐ ఉదయ్ కిరణ్ కుమార్ ప్రత్యేక నిఘా

**మంచిర్యాల, 26 జూలై 2026 (జై భీమ్ న్యూస్)**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలో శాంతిభద్రతల పరిరక్షణకు పోలీసులు కట్టుదిట్టమైన చర్యలు చేపడుతున్నారు. జన్నారం పోలీస్ స్టేషన్‌లో ఎస్ఐగా ఉదయ్ కిరణ్ కుమార్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి మండలంలో రాత్రి వేళల్లో ప్రత్యేక గస్తీ నిర్వహిస్తూ ఆకతాయిలు, త్రిబుల్ రైడింగ్, బైక్ రేసింగ్, పేకాట, గంజా వంటి చట్టవ్యతిరేక కార్యకలాపాలపై ఉక్కుపాదం మోపుతున్నారు. ముఖ్యంగా రాత్రి వేళల్లో రోడ్లపై అనవసరంగా సంచరించే యువకులు, గుంపులుగా తిరిగేవారిని గుర్తించి వారిని పోలీస్ స్టేషన్‌కు పిలిపించి కౌన్సెలింగ్ నిర్వహిస్తున్నారు. వారి తల్లిదండ్రులకు కూడా అవగాహన కల్పిస్తూ భవిష్యత్తులో ఇటువంటి చర్యలకు పాల్పడవద్దని హెచ్చరిస్తున్నారు. అదేవిధంగా త్రిబుల్ రైడింగ్, నిర్లక్ష్యంగా వాహనాలు నడపడం, బైక్ రేసింగ్ నిర్వహించడం వంటి ట్రాఫిక్ నిబంధనల ఉల్లంఘనలపై ప్రత్యేక డ్రైవ్ చేపట్టి చట్టపరమైన చర్యలు తీసుకుంటున్నారు. పేకాట, గంజా వంటి అక్రమ కార్యకలాపాలపై కూడా నిరంతర నిఘా కొనసాగిస్తూ, నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారిస్తున్నారు. ఎస్ఐ ఉదయ్ కిరణ్ కుమార్ స్వయంగా పోలీసు సిబ్బందితో కలిసి రాత్రింబవళ్లు గస్తీ నిర్వహిస్తూ ప్రజల్లో భద్రతాభావాన్ని పెంపొందించేందుకు కృషి చేస్తున్నారని స్థానికులు అభినందిస్తున్నారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించే వారిపై కఠిన చర్యలు కొనసాగుతాయని పోలీసులు స్పష్టం చేశారు.

